ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 2 అక్టోబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 194 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్‌ను తెచ్చిందే బీఆర్ఎస్




# మూసీ ఇళ్ల కూల్చివేత మొదలు

**ఖాళీ చేసిన వారి ఇళ్ల కూల్చివేత ప్రారంభం**

**పోలీస్ బందోబస్తు మధ్య కొనసాగుతున్న పనులు**

**ఖాళీ చేసిన వారిని డబుల్ ఇళ్లకు తరలింపు**



**హైదరాబాద్,అక్టోబర్1(అక్షరం న్యూస్):** మూసీ పరివాహక ప్రాంతాల్లో కూల్చివేతలు మొదలయ్యాయి. చాదర్‌ఘాట్ శంకర్ నగర్ బస్తీలో కూల్చివేతలను మంగళవారం ఉదయం అధికారులు ప్రారంభించారు. ఇళ్ళు ఖాళీ చేసిన వాటిని అధికారులు కూల్చివేస్తున్నారు. ఎలాంటి అవాంతరాలు జరుగకుండా భారీగా పోలీసులను మోహరించారు. దాదాపు 140 ఇళ్లు ఖాళీ అయ్యాయి. ఇళ్లు ఖాళీ చేసిన వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించినట్లు సమాచారం. ఈ క్రమంలో మలక్‌పేట పరిధిలోని శంకర్‌నగర్‌లో మూసీ రివర్‌బెడ్‌లోని ఇళ్ల కూల్చివేతలను అధికారులు చేపట్టారు. ఇక్కడ స్వచ్ఛందంగా ఖాళీ చేసిన నిర్వాసితుల ఇళ్లను కూల్చివేస్తున్నారు. వీధులు ఇరుకుగా ఉండటంతో కూలీల సహాయంతో కూల్చివేతలు కొనసాగిస్తున్నారు. నిర్వాసితులను రెండు పడక గదుల ఇళ్లకు తరలిస్తున్నారు. నిర్వాసితుల సామగ్రి తరలింపునకు వాహనాలను ఏర్పాటు చేశారు. మరోవైపు అంబర్‌పేట్ నియోజకవర్గం గోల్నాక డివిజన్ తులసి రామ్ నగర్‌లో మూసీ పరీవాహక ప్రాంత వాసులను భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించనున్నారు. ఈ కూల్చివేతలపై స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ స్పందించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. మా ఇళ్లు కూల్చడానికి మీరు ఎవరు..? ఇళ్లు కూల్చి ఇక్కడ పార్కులు కడతారా..? అని ప్రశ్నించారు. కాగా.. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌ను వరదల నుంచి రక్షించేందుకు, ఆక్రమణకు గురైన మూసీ నది పరివాహక ప్రాంతాలను పునరుద్ధరించి, కాలుష్య

### బతుకమ్మ, దసరా ఉత్సవాలకు విస్తృత

# ఏర్పాట్లు చేయండి

**- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ మంత్రి కొండ సురేఖ**


**- వరంగల్ నగర మేయర్, జిల్లా కలెక్టర్, సిపి, అధికారులతో మంత్రి సమీక్ష**



# హర్యానాలో అక్టోబర్ 5న పోలింగ్

## ముగిసిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారం

**హర్యానా,అక్టోబర్1(అక్షరం న్యూస్):** హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగిసింది. అక్టోబర్ 5న జరిగే పోలింగ్‌లో మొత్తం 90 స్థానాలలో ఓటర్లు తమ నిర్ణయాన్ని ప్రకటించనున్నారు. ఈసారి 90 సీట్లకు గానూ మొత్తం 1028 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అక్టోబరు 8వ తేదీన ఎన్నికల ఫలితాలు రానున్నాయి. ఈ ఎన్నికలలో బిజెపి, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, జెజెపి, ఇండియన్ నేషనల్ లోక్‌దళ్, బిఎస్‌పి కూటమి పోటీలో ఉండగా, ప్రధాన పోటీ మాత్రం కాంగ్రెస్, బీజేపీల మధ్యే సాగనుంది.



# మూసీ మీద చర్చకు నీ అయ్యను రమ్మను

## కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి తీవ్ర విమర్శలు

**హైదరాబాద్,అక్టోబర్1 (అక్షరం న్యూస్):** అమెరికాలో చదువుకున్నావు.. అసలు నీకు కామన్ సెన్స్ ఉందా అంటూ మాజీ మంత్రి కేటీఆర్ పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శివాలెత్తారు. అంతటితో ఆగక.. మూసీ మీద చర్చకు నీ అయ్యను రమ్మను కేటీఆర్ అంటూ సవాల్ విసిరారు మంత్రి. దీనితో మూసీ ప్రక్షాళన వేదికగా.. కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ మధ్య రాజకీయ విమర్శలు జోరందుకున్నాయి. హైదరాబాద్ నగరంలోని మూసీ పరివాహక ప్రాంతాల్లో ఆక్రమణలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి దృష్టి సారించింది. మూసీ సుందరీకరణకై ప్రక్షాళన చేసేందుకు మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ పక్కా ప్లాన్‌తో ముందుకు వెళ్తోంది. మూసీ పరివాహక ప్రాంతంలో 55 కి.మీ పరిధిలో మొత్తం 40 వేల ఆక్రమణలను అధికారులు గుర్తించారు. తాజాగా వాటి కూల్చివేతలను సైతం




# నేటినుంచే బతుకమ్మ సందడి

**ఊరూవాడా ఇక సందడే సందడి**

**శరన్నవరాత్రికి సిద్ధమయిన అమ్మవారి ఆలయాలు**

**నిజామాబాద్,అక్టోబర్1(అక్షరం న్యూస్):** శరన్నవరాత్రులు, బతుకమ్మ పండుగ ఈ రెండు కలగలిపి రావడంతో తెలుగు రాష్ట్రాల్లో సందడి నెలకొననుంది. బెంగాల్లో దుర్గా నవరాత్రులు వైభవంగా చేస్తారు. ఎపిలో కూడా శరన్నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా సాగుతాయి. దీంతో అమ్మవారి ఆలయాలు ముస్తాబు అయ్యాయి. బాసర, ధర్మపురి, విజయవాడ, శ్రీశైలం ఆలయాల్లో ఉత్సవాలు వైభవంగా సాగుతాయి. బుధవారం అమావస్యతో పెతరమావాస్యగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు మొదలవుతాయి. అలాగే పెద్దలకు బియ్యం ఇవ్వడం తెలంగాణలో ఆనవాయితీ. ఇది అమావాస్యరోజు పెద్ద ఎత్తున చేపడతారు. ఇదే క్రమంలో తెలంగాణ పూల జాతర బతుకమ్మలకు కూడా ప్రత్యేకత ఉంది.



# దసరా రద్దీకి స్పెషల్ బస్సులు



**విజయవాడ,అక్టోబర్1:** దసరా పండగ సందర్భంగా ఏపీలోని ప్రయాణికులకు ఆర్టీసీ యాజమాన్యం గుడ్ న్యూస్ చెప్పింది. ఏపీఎస్ఆర్టీసీ తరపున 6,100 స్పెషల్ సర్వీస్ లు నడిపేందుకు సిద్ధమైంది. అక్టోబర్ 4 నుంచి 11వ తేదీ వరకు అంటే దసరా పండగకు ముందు 3,040 బస్సులు అందుబాటులో ఉంటాయి. ఇక దసరా మూడు రోజుల రద్దీ పెద్దగా ఉండదు కాబట్టి స్పెషల్ సర్వీస్‌లకు బ్రేక్ ఇచ్చారు అధికారులు. దసరా తర్వాత అంటే అక్టోబర్ 12 నుండి 20వ తేదీ వరకు 3,060 స్పెషల్ సర్వీస్ లను ఏపీఎస్ఆర్టీసీ నడిపేందుకు నిర్ణయించింది. తెలుగు రాష్ట్రాల్లో స్కూళ్లు, కాలేజీలకు ఇప్పటికే

# తిరుమల లడ్డూ వ్యవహారం

**తాత్కాలికంగా సిట్ దర్యాప్తు నిలిపివేత**

**సుప్రీంలో విచారణే కారణం: డిజిపి**



**అమరావతి,అక్టోబర్1:** తిరుమల లడ్డూ కల్తీ వివాదం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది.. లడ్డూ కల్తీ వ్యవహారంపై సిట్ దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది.. మరోవైపు సుప్రీంకోర్టులో సైతం విచారణ జరుగుతోంది.. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం సంచలన నిర్ణయం తీసుకుంది. కల్తీ నెయ్యి వివాదంపై సిట్ దర్యాప్తును తాత్కాలికంగా నిలిపివేసింది. సుప్రీం కోర్టులో విచారణ జరుగు తున్న నేపథ్యంలో

### బతుకమ్మ, దసరా ఉత్సవాలకు విస్తృత

# ఏర్పాట్లు చేయండి

వరంగల్,అక్టోబర్1: బతుకమ్మ, దసరా పండుగ ఉత్సవాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కరిమాబాద్ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన జిల్లా యంత్రాంగం, జిడబ్ల్యూ ఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో కరీమాబాద్ రంగలీల మైదానం(ఉర్సు గుట్ట) లో సద్దుల బతుకమ్మ, దసరా పర్వదినం సందర్భంగా నిర్వహించిన సమావేశానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నగర మేయర్ గుండు సుధారాణి, నగర పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జిల్లా కలెక్టర్ డా సత్య శారద, బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే లతో కలసి సమీక్షించి సమర్ధ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ జరుపుకుంటామని వారి సౌకర్యార్థం అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద మైదానం చదును, రహదారిపై గుంతలు పూడ్చాలని, డస్టింగ్, లైటింగ్, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువులలో గుర్రెపు డెక్క తొలగించాలని, ఆయా పనులు వేగవంతంగా చేపట్టి బుధవారం నాటికి పూర్తి చేయాలన్నారు. బతుకమ్మ ఆట స్థలాల వద్ద ప్రతిరోజు శుభ్రం చేయాలని మునిసిపల్ అధికారులను సూచించారు. దసరా పర్వదినం సందర్భంగా రంగలిలా మైదానంలో అంగరంగ వైభవంగా జరుపుకొనే వేడుకలకు దసరా కమిటీ కోరిన విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు.తగినంత లైటింగ్ పారిశుద్యం మంచినీటి సౌకర్యం, సీటింగ్, ట్రాఫిక్ నియంత్రణ, మహిళ పురుషుల పోలీసులతో పటిష్ట పోలీసు బందోబస్తు, సిసి కెమెరాల ఏర్పాటు, నిరంతర విద్యుత్ సరఫరా, నగరం నలుమూలల నుండి ప్రజలు వచ్చేలా టిఎస్ఆర్టిసి ద్వారా బస్సుల ఏర్పాటు, పార్కింగ్, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య అంబులెన్స్ లు, అగ్నిమాపక యంత్రం ఏర్పాటు, ఆయా చెరువుల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. తెలంగాణ సంప్రదాయం, సాంస్కృతి ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన అంతర్గత రహదారులలో గుంతలను పూడ్చాలన్నారు. ఏలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అంకిత భావంతో ఏర్పాట్లు చేయాలని మంత్రి కోరారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ అనుభవజ్ఞులైన అన్ని విభాగాల అధికారుల సహకారంతో పండుగల ఏర్పాట్లను విజయవంతం చేయాలని బల్దియా కమిషనర్ ఆయా విభాగాలతో ఇప్పటికే సమావేశాలు ఏర్పాటు చేసి విజయవంతం చేయడానికి తగు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. లైటింగ్, డస్టింగ్, బల్దియా వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువుల్లో గుర్రపు డేక్క తొలగింపు, గతంలో మాదిరిగా ఆలయాలకు లైటింగ్ ఏర్పాట్లు చేయడంతో పాటు సద్దుల బతుకమ్మ పండుగ వరకు చెరువుల్లో గుర్రపు డెక్క సకాలంలో తొలగింపుతో పాటు ప్రణాళిక ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయుటకు జీడబ్ల్యూఎంసి ముందుకు వెళుతున్నదని అన్నారు. మంత్రివర్యుల సూచన మేరకు బల్దియా తరపున చేపట్టవలసిన కార్యక్రమాలను సమీక్షించుకొని ఏమైనా అసంపూర్తిగా మిగిలియున్న పనులు ఉంటే కమీషనర్ పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటారని బల్దియా తరఫున అదనపు ఏర్పాట్లు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని నగర పరిధిలోని చెరువుల వద్ద చేయాల్సిన ఏర్పాట్ల గురించి కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి వేగవంతంగా పూర్తి చేయుటకు అధికారులకు సూచనలు చేశారని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ దసరా నిర్వహించుకొనుటకు శాఖల అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బల్దియా సంబంధిత శాఖల అధికారులతో ఆయా పనులు త్వరితంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుటకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు భారీ వాహనాలు ప్రధాన రహదారిపై రాకుండా మళ్లించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు మరుపల్ల రవి, పల్లం పద్మ రవి, డిసిపి సలీమా, అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, పోలీస్, ఇరిగేషన్ ఎన్పీడీసీఎల్, ఫైర్, మెడికల్ అండ్ హెల్త్, తదితర శాఖల అధికారులు, కరీమాబాద్ దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపూరి సంజయ్, మెడిది మధుసూదన్,సందీప్ రంగశాయిపేట దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గుండు పూర్ణ చందర్, రాంమూర్తి, కరుణాకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హర్యానాలో అక్టోబర్ 5న పోలింగ్

2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో నువ్వానేనా అన్నట్లుగా నిలిచిన ఎన్డీయే, ఇండియా కూటముల తరపున బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు సరిగ్గా నాలుగున్నర నెలల తర్వాత మరోసారి నేరుగా హర్యానాలో తలపడనున్నాయి. హర్యానాతో బాటే జమ్మూ-కశ్మీర్ ఎన్నికలుండటం, ఈ ఫలితాల తర్వాత వెంటనే మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలుండటంతో హర్యానా ఎన్నికలలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. ఈసారి ఇక్కడ పోటీ చేస్తున్న మొత్తం 1028 మందిలో 538 మంది (52%) కోటీశ్వరులేనని ఏడీఆర్ ప్రకటించింది. నార్నౌండ్ సెగ్మెంట్ బీజేపీ అభ్యర్థి కెప్టెన్ అభిమన్యు రూ.491 కోట్లతో అత్యంత సంపన్న అభ్యర్థిగా ఉండగా, రెండు, మూడు స్థానాల్లో సోహ్నా కాంగ్రెస్ అభ్యర్థి రోహ్తాస్ సింగ్ (రూ.484 కోట్లు), హిసార్ నుంచి బరిలో నిలిచిన సావిత్రి జిందాల్(రూ.270 కోట్లు) నిలిచారు. ఈసారి బరిలో నిలిచిన వారిలో 133 మంది మీద క్రిమినల్ కేసులున్నాయి. మొత్తం అభ్యర్థుల్లో 100 మందే మహిళలున్నారు. రెండు పర్యాయాలుగా అధికారంలో ఉన్న బీజేపీ 'ఆగకుండా.. పురోగమిస్తున్న హర్యానా' (నాన్‌స్టాప్ హర్యానా) నినాదంతో ముందుకుపోతుండగా, బీజేపీ పాలనలో అవినీతి బాగా పెరిగిందని విమర్శిస్తున్న కాంగ్రెస్ 'హర్యానా%ా% లెక్కలు అడుగుతోంది' (హర్యానా మాంగే ఇసాబ్) అనే నినాదంతో దూసుకుపోతోంది. 2014లో హర్యానాలోని పదికి పది లోక్‌సభ సీట్లు గెలుచిన బీజేపీ, తర్వాతి అసెంబ్లీ ఎన్నికలలో 47 స్థానాలు గెలిచి, స్పష్టమైన ఆధిక్యంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 10 సీట్లు సాధించినా, అసెంబ్లీలో 40 సీట్లే గెలిచింది. దీంతో ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్ఎల్డీ) నుంచి విడిపోయి, ఏడాదిలోనే ఎన్నికలు ఎదుర్కొని 10 అసెంబ్లీ స్థానాలు గెలిచిన దేవీలాల్ మనవడు దుష్యంత్ చౌతాలా పార్టీ 'జననాయక్ జనతా పార్టీ' (జేజేపీ)తో పొత్తు పెట్టుకొని అక్కడ సంకీర్ణ సర్కారును ఏర్పాటు చేసింది. కాగా, గత మార్చిలో జేజేపీ నేత ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోగా, స్వతంత్రుల మద్దతుతో బీజేపీ సర్కారును నిలబెట్టుకుంది. ఆ వెంటనే నాటకీయ పరిణామాల మధ్య రెండు సార్లు సీఎంగా ఉన్న మనోహర్ లాల్ ఖట్టర్ చేత రాజీనామా చేయించి, ఓబీసీ నేతగా ఉన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నాయబ్ సింగ్ సైనీని సీఎంను చేసి ఎన్నికలను ఎదుర్కొంటోంది. మరోవైపు, కాంగ్రెస్ గతంలో కంటే కాంగ్రెస్ ఇక్కడ బాగా పుంజుకుంది. 2024 లోక్‌సభ ఎన్నికలలో 10 సీట్లలో ఒక సీటు మిత్రపక్షమైన ఆప్‌కు కేటాయించి, 9 సీట్లలో బరిలో దిగిన కాంగ్రెస్ 5 సీట్లు గెలిచింది. కానీ, మాజీ సీఎం, ఇక్కడి కాంగ్రెస్‌కు పెద్దదిక్కుగా ఉన్న భూపిందర్ సింగ్ హుడా వర్గం, దళిత నేత కుమారి షెల్జా వర్గం, రాజ్యసభ ఎంపీ రణ్‌దీప్ సుర్జేవాలా వర్గాలు ఎవరికివారుగా ఉండటం కాంగ్రెస్‌కు తలనొప్పిగా మారింది. గత లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో జట్టుకట్టిన ఆప్, ఈ అసెంబ్లీ ఎన్నికల్లో విడిగా పోటీచేస్తోంది. 40 సీట్లలో తన అభ్యర్థులను దించింది. ముఖ్యంగా హర్యానా- ఢిల్లీ సరిహద్దు ప్రాంతాల మీద ఆప్ ఫోకస్ పెట్టింది. ఇక.. హర్యానా మాజీ ఉప ముఖ్యమంత్రి దుష్యంత్ చౌతలా నేతృత్వంలోని జననాయక్ జనతా పార్టీ, చంద్రశేఖర్ ఆజాద్‌నేతృత్వంలోని ఆజాద్ సమాజ్ పార్టీతో పొత్తుపెట్టుకుంది. మొత్తం 90 సీట్లలో జేజేపీ 70 చోట్ల, ఆజాద్ సమాజ్ పార్టీ 20 చోట్ల పోటీ చేస్తున్నాయి. ఓంప్రకాష్ చౌతాలాకు చెందిన ఇండియన్ నేషనల్ లోక్‌దళ్, బహుజన్ సమాజ్ పార్టీతో పొత్తు పెట్టుకుంది. హర్యానాలో జాట్‌ల తర్వాత దళితులదే అత్యధిక ఓటు బ్యాంకు. మొత్తం 90 సీట్లలో 17 సీట్లు ఎస్సీ రిజర్వుడ్ స్థానాలు కాగా, 35 సీట్లలో దళిత ఓటుబ్యాంకు నిర్ణయాత్మక శక్తిగా ఉంది. జాట్, దళిత ఓటు బ్యాంకును ఏ పార్టీ పొందగలిగితే వారిదే గెలుపు అన్నట్లుగా పరిస్థితి ఉంది.

# దసరా రద్దీకి స్పెషల్ బస్సులు

ప్రభుత్వాలు సెలవలు ప్రకటించాయి. హాస్టల్స్ లో చదువుకుని విద్యార్థులంతా సెలవుల సందర్భంగా సొంత ఊళ్లకు వెళ్తుంటారు. ఇక ఉద్యోగులు కూడా పండగ సెలవలకు సొంత ప్రాంతాలకు వెళ్తారు. ఈ నేపథ్యంలో బస్సు సర్వీస్ లను ఏపీఎస్ఆర్టీసీ పెంచింది. అయితే ఈసారి స్పెషల్ సర్వీస్ ల పేరుతో స్పెషల్ చార్జీలు మాత్రం ఉండవని తేల్చి చెప్పింది. స్పెషల్ సర్వీస్ లు అయినా కూడా చార్జీలను పెంచడం లేదని ప్రకటించింది. ఇది ప్రయాణికులకు ఊరటనిచ్చే అంశం. రాను పోను ప్రయాణ టికెట్లు ఒకేసారి బుక్ చేసుకునేవారికి ఏపీఎస్ఆర్టీసీ రాయితీ కూడా ప్రకటించింది. తిరుగు ప్రయాణానికి కూడా టికెట్ బుక్ చేసుకుంటే టికెట్ రేటులో 10శాతం రాయితీ ఇస్తారు. విజయవాడ, తిరుపతి, హైదరాబాద్ మధ్య నడిచే ఏసీ బస్సులకు కూడా ఈ రాయితీ సౌకర్యం వర్తిస్తుంది. ఏపీలోని జిల్లా కేంద్రాల మధ్యే కాకుండా తెలంగాణ, చెన్నై, బెంగళూరు ప్రాంతాలకు, అక్కడినుంచి వచ్చే వారికోసం కూడా ప్రత్యేక బస్ సర్వీసులు అందుబాటులో ఉంటాయని తెలిపారు అధికారులు. అటు తెలంగాణ ఆర్టీసీ కూడా దసరా సందర్భంగా స్పెషల్ సర్వీస్ లను అందుబాటులోకి తెచ్చింది. 6వేల సర్వీస్ లు దసరా సందర్భంగా ప్రజలకు అందుబాటులో ఉంటాయని టీజీఎస్ఆర్టీసీ ఇదివరకే ప్రకటించింది. ఈ సర్వీస్ లను ఇటు ఏపీ ప్రజలు కూడా వినియోగించుకుంటారు. అదే సమయంలో ఏపీఎస్ఆర్టీసీ మరో 100 సర్వీస్ లు అదనంగా నడిపేందుకు నిర్ణయించింది. అంటే తెలంగాణ ఆర్టీసీ 6వేలు, ఏపీ ఆర్టీసీ 6,100 మొత్తంగా 12,100 స్పెషల్ సర్వీస్ లు రెండు తెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు దసరా సందర్భంగా అందుబాటులో ఉంటాయనమాట. దసరా సందర్భంగా సెలవల్లో విహారయాత్రలు వెళ్లేవారికి కూడా ఈ స్పెషల్ సర్వీస్ లు మరింత ఉపయోగకరంగా ఉంటాయని అంచనా వేస్తున్నారు అధికారులు. దసరా సెలవల్లో ఎక్కువగా విహార యాత్రలకు వెళ్తుంటారు. అటు పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు కూడా స్పెషల్ సర్వీస్ లు ఉపయోగపడతాయని అంటున్నారు. బస్సులతోపాటు దసరా సందర్భంగా ప్రత్యేక రైళ్లు కూడా ప్రయాణికులకు అందుబాటులోకి రాబోతున్నాయి. అక్టోబర్ నెలలో మొత్తం 650 స్పెషల్ ట్రైన్స్ ని నడిపేందుకు సౌత్ సెంట్రల్ రైల్వే నిర్ణయించింది. నవంబర్ నెలలో కూడా వీటిని కంటిన్యూ చేయడానికి షెడ్యూల్ వేసింది. పండల సందర్భంగా రద్దీని నివారించేందుకు స్పెషల్ సర్వీస్ లు నడుస్తాయి. అయితే రైల్వే మాత్రం స్పెషల్ సర్వీస్ లకు స్పెషల్ చార్జీలను ఫిక్స్ చేస్తుంది.

## ఇచ్చిన హామీలు మరిచిన కాంగ్రెస్

**- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు**



**కరీంనగర్, తిమ్మాపూర్ అక్టోబర్ 01 (అక్షరం న్యూస్)**
మానకొండూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు మీడియా సమావేశంలో మాట్లాడారు సోమవారం మానకొండూర్ నియోజకవర్గంలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ పర్యటనలో ప్రజలకు ఉపయోగపడే హామీలు ఏమి లేవని,వారి పర్యటన మొత్తంలో హైడ్ర, మూసి నది మీదనే నడిచిందని,హైడ్రాను మొదటగా స్వాగతించింది కేటీఆర్, బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు.హైడ్రా పై హైకోర్ట్ మొట్టికాయలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదని, పేద కుటుంబాల ఇండ్ల కూల్చివేతల విషయంలో వారికి కచ్చితంగా బీఆర్ఎస్ పార్టి సాపోర్ట్ ఉంటుందని అన్నారు. మంత్రి కొండ సురేఖ పై సోషల్ మీడియాలో వైరల్ చేసిన వారిపై కేసులు పెట్టీ జైల్లో పెట్టాలన్నారు.మానకొండూర్ బాలికల ఉన్నత పాఠశాలలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని, మహిళలకు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని మంత్రి సీతక్కకు సూచించారు.ఇద్దరు మంత్రులకు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారయణ నియోజకవర్గ సమస్యలపై ఒక్క రిప్రజెంటేషన్ కూడా ఇవ్వలేదని అన్నారు.కేసీఆర్, కేటీఆర్ లను తిట్టడానికి హైదారాబాద్ నుండి మానకొండూర్ కి వచ్చారా అని ఎద్దేవా చేశారు.మా నాయకులపై కార్యకర్తలపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోబని మంత్రులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఐ20టీవీ ఛానల్ ఆధ్వర్యంలో శరవేగంగా బతుకమ్మ పాట చిత్రీకరణ...!

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, అక్టోబర్ - 01 (అక్షరం న్యూస్):**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి దేవాలయంలో ఐ ట్వంటీ ఛానెల్ లో పప్పి హీరో డైరెక్షన్లో బతుకమ్మ పాట చిత్రీకరణ జరుగుతోంది. ఉయ్యాలో ఉయ్యాలో బతుకమ్మ ఉయ్యాలో అనే బతుకమ్మ పాటలో నాగలక్ష్మి,రాధిక,శ్రీవల్లి,సిరిలు నటిస్తున్నారు.ఈ పాటను డిఓపిగా చందు తన బృందంతో చిత్రీకరిస్తున్నారు. గతంలో ఐ ట్వంటీ ఛానల్ లో వచ్చిన పాటలను యూట్యూబ్లో బ్లాక్ బస్టర్ చేసిన యూజర్స్,ప్రేక్షకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ బతుకమ్మ పాటను కూడా అందరూ ఆదరించి బ్లాక్ బస్టర్ హిట్ చేయాలని కోరారు.

## ఏఈవోల సమస్యలను పరిష్కరించండి

**జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం**



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) అక్టోబర్ 01:**
జిల్లాలోని పన్నెండు మండలాల ఏఈవోలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఏఈవోల సంఘం గౌరవ అధ్యక్షురాలు కళ్యాణి మాట్లాడుతూ డిజిటల్ క్రాఫ్ట్ సర్వేర్ నిర్వహించడానికి గ్రామస్థాయిలో గ్రామ వ్యవసాయ సహాయకులు నియమించాలని కోరారు, అలాగే ఖాళీగా ఉన్నటువంటి ఏఈఓ లను భర్తీ చేయాలని చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారుజేఏసీ కార్యదర్శి నరసింహులు ట్రెజరర్ ప్రతిభతో పాటు ఏఈఓ లు తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛతా హి సేవ కార్యక్రమానికి ప్రత్యేక చొరవ

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 01/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని ప్రత్యేక చొరవ చూపడం జరుగుతుందని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. మంగళవారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా స్వభావ్ స్వచ్ఛతా, సంస్కార్ స్వచ్ఛతా అనే థీంతో మంగళవారం బండ్లగూడ వార్డు కార్యాలయం కు దగ్గరలోని జీవీ పాయింట్ క్లియర్ చేయించి, హైదరాబాద్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులతో కమీషనర్ బి. శరత్ చంద్ర నినాదాలు చేయించారు. అనంతరం లిబ్డం విల్లా దగ్గరలోని రెడ్యూస్, రెస్యూ, రీ సైకిల్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సెంటర్ అందుబాటులో ఉండి ఒక సంవత్సరకాలం అయిందని ప్రజలు, నిరూపయోగమైన వస్తువులు బట్టలు, పుస్తకాలు, ఎలక్ట్రానిక్, ఆట వస్తువులు ఇక్కడ ఇస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, శానిటరీ జవాన్లు సురేష్, నరేందర్, సుభాష్, రాము, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# మూసీ మీద చర్చకు నీ అయ్యను రమ్మను

ప్రారంభించారు అధికారులు. అయితే మూసీ పరివాహక ప్రాంతంలో గల ఆక్రమణదారులు మాత్రం నిరసనలు తెలుపుతున్న నేపథ్యంలో.. ప్రభుత్వం వారికి డబుల్ బెడ్ రూమ్ గృహాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చింది. అయితే మూసీ ప్రక్షాళన పేరుతో ప్రభుత్వం చేస్తున్న చర్యల పట్ల బీఆర్ఎస్ ముందు నుండి విమర్శలు గుప్పిస్తోంది. అయితే కాంగ్రెస్ కూడా అదే స్థాయిలో ఎదురుదాడికి దిగింది. తాజాగా ఈ వ్యవహారానికి సంబంధించి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కొంచెం ఘాటుగానే బీఆర్ఎస్ పై విమర్శలు చేశారు. అంతేగాక డైరెక్ట్ గా మాజీ సీఎం కేసీఆర్ లక్ష్యంగా సైతం విమర్శలు ఎక్కుపెట్టారు. మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. గతంలో తాను మూసీ ప్రక్షాళన కోసం 11 రోజులు దీక్ష చేసినట్లు, మానవత్వం ఉన్న ప్రతి మనిషి మూసీ ప్రక్షాళనకు మద్దతు ఇస్తారన్నారు. ఇక్కడి ఆక్రమణలు తొలగించేందుకు ప్రజలను ఒప్పిస్తామని, అలాగే ప్రభుత్వం తగిన రీతిలో సాయం చేసేందుకు సిద్దంగా ఉందన్నారు. ప్రతి బాధితుడికి న్యాయం చేస్తామన్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీకి మానవత్వం లేదని, అందులో కేసీఆర్, కేటీఆర్ లకు అస్సలు లేదన్నారు. అమెరికాలో చదవుకున్నావ్.. కేటీఆర్ అసలు నీకు కామన్ సెన్స్ ఉందా అంటూ ఘాటుగా ప్రశ్నించారు. త్వం ప్రజా సంక్షేమ పాలన సాగిస్తుంటే.. మరో వైపు ఓర్వలేని బీఆర్ఎస్ ప్రజలను పలు విధాలుగా రెచ్చగొడుతుందన్నారు. అయితే ప్రజలు వారి మాటలు నమ్మే పరిస్థితిలో లేదని, ఇప్పటికైనా బుద్ధి మార్చుకోవాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు తాము పాటుపడుతుంటే.. అభివృద్ధిని అడ్డుకొనేందుకు బీఆర్ఎస్ శతవిధాలా ప్రయత్నిస్తుందన్నారు.

# మూసీ ఇళ్ల కూల్చివేత మొదలు

కోరల నుంచి మూసీని కాపాడేందుకు ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది.అధికారులు ముందుగా మూసీ నది ఎఫ్‌టీఎల్ పరిధిని సర్వే చేశారు. అందులో దాదాపు 16 వేల నివాసాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు తేలింది. అందులో పేద, మధ్యతరగతి వారు నివసిస్తున్నారు. దీంతో ప్రభుత్వం.. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పేదలకు ఉచితంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం ఇప్పటికే జీఓ కూడా జారీ చేసింది. అయితే డబుల్ బెడ్రూమ్‌లు ఎవరికి ఇవ్వాలనే దానిపై తాజాగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి.. గుర్తించి ఇళ్లపై గుర్తులు వేశారు. కాగా... ఇటీవల మూసీ నది పరివాహక ప్రాంతాల్లో అధికారులు పర్యటించి ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వచ్చే ఇళ్లను గుర్తించి వాటిపై పెద్ద అక్షరాలతో పెయింట్ వేసిన విషయం తెలిసిందే. అయితే తమ ఇళ్లను కూల్చి వేస్తారంటూ ఆందోళన చెందిన స్థానిక ప్రజలను అధికారులపై తిరగబడ్డారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ పలువురు స్థానికులు ఆందోళనకు దిగారు. మూసీ రివర్ బెడ్‌లో ఉన్న ఇళ్లు, వాటి యాజమానుల వివరాలు నమోదు చేసేందుకు వచ్చిన అధికారులను పలు ప్రాంతాల్లో నివాసితులు అడ్డుకున్నారు. చివరకు భారీ పోలీసులు భద్రత నడుమ రెవెన్యూ అధికారులు ఇళ్లపై మార్క్ వేశారు. ప్రస్తుతం మరికొన్ని ప్రాంతాల్లో కూడా మార్క్ సర్వే ను అధికారులు కొనసాగిస్తున్నారు. పోలీసు భద్రత మధ్యే ఈ సర్వే సాగుతోంది. కూల్చివేయాల్సిన ఇళ్లకు అధికారులు మార్క్ వేస్తున్నారు. అక్కడి ప్రజలు ఇళ్లు ఖాళీ చేసిన వెంటనే అధికారులు ఆ ఇళ్లను కూల్చివేయనున్నారు.

# నేటినుంచే బతుకమ్మ సందడి

తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో సంబురంగా జరుపుకునే పండుగ బతుకమ్మ ఏటా 9 రోజుల పాటు అంగరంగ వైభవంగా సాగుతుంది. ప్రతీ యేటా భాద్రపద అమావాస్య మొదలు ఆశ్వీయుజ శుక్ల అష్టమి వరకు తొమ్మిది రోజులు బతుకమ్మ పండుగ జరుపుకుంటారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ తొమ్మిది రోజుల పాటూ రాష్ట్ర వ్యాప్తంగా ఊరూ వాడా ఎక్కడ చూసినా సందడే కనిపిస్తుంది. ఈ తొమ్మిది రోజుల పాటు మహిళలు రోజుకో విధమైన బతుకమ్మను పేర్చి ఆడిపాడుతారు. పూలతో ముచ్చటగా బతుకమ్మలు తయారు చేసి అంతా కలసి ఆడిపాడతారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో సంబరాలు ముగుస్తాయి. తీరొక్క పూలను అందంగా స్తూపం, శంఖం, గోపురం ఆకారంలో అమర్చుకుంటారు. బతుకమ్మను ప్రధానంగా తంగేడు పూలు, గునుగు, గుమ్మడి, మందార, బంతి, చేమంతి, అడవి చామంతి, గోరింట, బీర పువ్వులతో పేరుస్తుంటారు. ఈ ఏడాది బతుకమ్మ పండుగ అక్టోబర్ 2 నుంచి 10 తేదీ వరకు జరుపుకోనున్నారు. ఈ యేడు విస్తారంగా కురిసి చెరువులు కుంటలు నిండడంతో ఎక్కడ చూసిన అడవి పూలు అందంగా విరబూసి పలకరిస్తున్నాయి. తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి సమర్పించే నైవేద్యాలకు అనుగుణంగా బతుకమ్మ పేర్లు కూడా ఉంటాయి. సద్దుల బతుకమ్మ చివరి రోజు పోయిరా బతుకమ్మ అంటూ వాటిని నీటిలో వదిలి ఆడవాళ్ళు అమ్మవారికి నమస్కారం చేసుకుంటారు. స్కూళ్లకు కూడా 2వ తేదీ నుంచి సెలవులు ప్రకటించారు. దీంతో ప్రజలు ముఖ్యంగా ఆడబిడ్డలు పల్లెలకు తరలి వెళతారు. దీంతో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొననుంది.

# తిరుమల లడ్డూ వ్యవహారం

ఈనెల 3వరకు సిట్ దర్యాప్తు నిలిపివేస్తున్నట్లు ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. కాగా.. సోమవారం లడ్డూ వివాదంపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. దీనిపై స్వతంత్ర దర్యాప్తు సంస్థ చేత విచారణ జరిపించాలని వైవీ సుబ్బారెడ్డి తరపు లాయర్లు వాదించారు. దీనిపై అభిప్రాయం చెప్పాలని కేంద్రాన్ని ఇప్పటికే కోర్ట్ కోరింది. గురువారం మధ్యాహ్నం దీనిపై విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో సిట్ విచారణను తాత్కాలికంగా వాయిదా వేయాలని ప్రభుత్వం నిర్ణయించి నట్టు డీజీపీ ద్వారకా తిరుమలరావు ప్రకటించారు. వాస్తవానికి దర్యాప్తు ఆపాలని కోర్టు ఆదేశించలేదు. కానీ ప్రభుత్వ తరపు లాయర్ల సూచన మేరకు సిట్ విచారణ 3వ తేదీ వరకూ నిలిపివేస్తున్నట్టు డీజీపీ స్పష్టం చేశారు. కేసు విచారణ నిష్పక్షపాతంగా జరుగుతుందని.. సర్వోన్నత న్యాయస్థానం పరిధిలో ఈ కేసు ఉన్న నేపథ్యంలో ఎక్కవ వివరాలు చెప్పలేమని తెలిపారు. అయితే ఇప్పటిదాక సిట్ క్షేత్రస్థాయిలో కొంతమేర దర్యాప్తు చేపట్టింది. టీటీడీకి నెయ్యి సరఫరా అవుతున్న విధానం, వినియోగిస్తున్న తీరు లాంటి అంశాలపై సిట్ దర్యాప్తు చేసింది. సర్వోన్నత న్యాయస్థానంలో 3న కేసు విచారణ జరుగుతుంది. ఆ తరువాత ధర్మాసనం డైరెక్షన్ మేరకు వ్యవహరిస్తామని ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. తిరుమలలో మీడియా సమావేశం నిర్వహించిన డీజీపీ.. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 4 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. ధ్వజారోహణం రోజు రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీఎం పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. బ్రహ్మోత్సవాల్లో సెక్యూరిటీ కి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. సీసీ కెమెరాలు, మొబైల్ డివైజ్ ద్వారా ఫింగర్ ప్రింట్ టెక్నాలజీని వినియోగిస్తామన్నారు. ట్రాఫిక్, పార్కింగ్ విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని.. ఆర్టీసీ అదనపు బస్సులు యాత్రికులకు అందుబాటులో ఉంటాయని.. డీజీపీ ద్వారకా తిరుమల రావు తెలిపారు.

### మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్‌ను తెచ్చిందే బీఆర్ఎస్

హైదరాబాద్,అక్టోబర్1: మూసీ ప్రక్షాళన విషయమై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలకు మంత్రి శ్రీధర్ బాబు గట్టి కౌంటర్ ఇచ్చారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతల తీరును తప్పుబట్టారు. 'మూసీ ప్రక్షాళనపై విపక్షాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాయి. మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్ ను తెచ్చిందే బీఆర్ఎస్ సర్కారు. మూసీలో అక్రమ కట్టడాలను గుర్తించాలని గతంలో కేసీఆర్ ఆదేశించలేదా?. మూసీని కాలుష్య రహితంగా చేయాలని కేసీఆర్ చెప్పలేదా? గతంలో బీఆర్ఎస్ నేతలు చేసిన పనులను మరిచిపోయినట్లున్నారు. పేదలు, మధ్య తరగతి ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం. 2021లో మూసీపై బీఆర్ఎస్ ప్రభుత్వం సమావేశాలు నిర్వహించింది. మూసీకి 50 మీటర్ల దూరంలో బఫర్ జోన్ ను నిర్ణయించారు. మాస్టర్ ప్లాన్ పూర్తి చేయాలని హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. బీఆర్ఎస్ హయాంలోనే మూసీ సరిహద్దులను ఫిక్స్ చేశారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకంటూ బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. విశ్వనగరం అనే పేరులోనే కాక కార్యాచరణ చేపట్టాలని మా ప్రభుత్వం ఆలోచిస్తుంది' అంటూ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

### గుంపుల వాసికి డీఎస్సీలో జిల్లా నాలుగో ర్యాంక్

**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 01(అక్షరం న్యూస్)**



ఓదెల మండలంలోని గుంపుల గ్రామానికి చెందిన సూత్రాల రాజమౌళి అతి పేద కుటుంబం నుండి ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ పరీక్షల్లో జిల్లాలోని నాలుగో ర్యాంకు సాధించి చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించుకున్నారు ఒక నిరుపేద కుటుంబం నుండి డీఎస్సీ ర్యాంకు కొట్టిన సూత్రాల రాజమౌళికి గ్రామంలో పలువురు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు చిన్నతనం నుండి చదువులో ఎంతో ఉత్సాహంతో ముందుకెళ్లి గుంపుల పాఠశాలలో పదవ తరగతి చదివి ఆ తర్వాత జమ్మికుంట లో ఇంటర్ పూర్తి చేసి. టిటిసి ఖమ్మంలో ప్రభుత్వ కాలేజీలో డిగ్రీ హైదరాబాదులో ఆపై చదువుల కోసం వెళ్లి డీఎస్సీ రాశాడని తండ్రి కిష్టయ్య ఆనందం వ్యక్తం చేశారు

## ట్రోఫీ విజేతగా శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల....



**కరీంనగర్, తిమ్మాపూర్ అక్టోబర్ 01 (అక్షరం న్యూస్)**

రూరల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ డెవలప్మెంట్ ఫౌండేషన్ వారు వరంగల్ పట్టణంలో నిర్వహించిన జాతీయస్థాయి ఆటల పోటీల్లో శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు కబడ్డీ, షాట్ పుట్ క్రీడల్లో పాల్గొని ప్రధమ బహుమతి విజేతలుగా నిలిచి ట్రోఫీని అందుకున్నారు. విద్యార్థులు కళాశాలకు విచ్చేసిన సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు పొందిన ట్రోఫీని కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి కి విద్యార్థులు అందజేశారు. ఇట్టి సందర్భంగా చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి విజేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి అవకాశం ఎప్పుడు వచ్చినా ఈ విధంగా అన్ని క్రీడల్లో పాల్గొని ప్రదమ విజేతలుగా నిలవాలని విద్యార్థులను కోరారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వలన క్రీడా నైపుణ్యమే కాకుండా మానసిక ఉల్లాసం తో పాటు చురుకుదనంగా ఉండి చదువు పట్ల కూడా ఆసక్తి పెంపొందించుకోగలుగుతాదని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. విద్యార్థులను ప్రోత్సహించిన కళాశాల ఫిజికల్ డైరెక్టర్ టీ.సునీత కి శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్, కళాశాల ప్రిన్సిపల్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు వివిధ ఆటల పోటీల్లో పాల్గొనుటకు అవకాశం కల్పించిన కళాశాల చైర్మన్ రమేష్ రెడ్డికి, ప్రిన్సిపల్ డాక్టర్. జి. వెంకటేశ్వర్లు కు టి.సునీత ఫిజికల్ డైరెక్టర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అభినందన సభలో పాల్గొన్న పాలనాధికారి పారువెల్ల రామారావు మీడియా ఇన్చార్జ్ గొంటి రమేష్, వివిధ డిపార్ట్మెంట్ల విభాగాధిపతులు అందరూ విజేతలుగా నిలిచిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు..

## ఫొటోలో జీవం ఉట్టిపడాలి...

### ఫోటోగ్రఫీ నూతన కమిటీ ఎన్నిక...




**మహబూబాబాద్ /గార్ల /అక్టోబర్1/అక్షరం న్యూస్...**

ఫొటోలో జీవం ఉట్టిపడాలంటే ఫోటోగ్రాఫర్ ఎంతో అంకితభావం, సృజనాత్మకతతో పనిచేయాల్సి ఉంటుంది. విధినిర్వహణలో ఫోటోగ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే ప్రయత్నం చేయాలనీ ఫోటోగ్రఫీలు డిమాండ్ చేస్తున్నారు. గార్ల మండల ఫోటో, విడియోగ్రఫీ అసోసియేషన్ నూతనకమిటిని మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలోని స్థానిక మంగపతి భవనంలో ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో అధ్యక్షునిగా బల్లెం దుర్గా ప్రసాద్, కార్యదర్శిగా శ్రీరామ్, కోశాధికారిగా రావూరి ప్రశాంత్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికకు సహకరించిన యూనియన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం గార్ల మండల సీనియర్ ఫోటోగ్రాఫర్ భాను స్టూడియో ప్రోప్రేటర్ జంజీరాల్ల భాస్కర్ భార్య అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిన ఫోటోగ్రాఫర్లు భాస్కర్ కు ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అక్కినపల్లి సతీష్, భాసిపంగు ప్రశాంత్, శ్రీనివాస్ రెడ్డి, విజయ్, నాగబాబు, వీరు, రాజు, రమేష్, ఏజస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని నిరసన...!

### బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం.



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, అక్టోబర్ – 01 (అక్షరం న్యూస్):**

రాష్ట్రవ్యాప్తంగా అడ్వకేట్ ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫెడరేషన్ అఫ్ బార్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ప్రధాన ద్వారం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం, టెన్యూర్ పిపి నియామకం, 41(ఎ) సిఆర్పిసి, 35 బిఎన్ఎస్ఎస్, సిఆర్పిసి అమెండ్మెంట్తదితర అంశాలను వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, కేశన్న గారి గోపికృష్ణ, కిషోర్ రావు, రేగుల దేవేందర్, నక్క దివాకర్, జంగం అంజయ్య, పర్లపెల్లి అంజయ్య, గడ్డం సత్యనారాయణరెడ్డి, సంటి సుజీవన్, పారువెల్ల శ్రీనివాస్, పంపరి శంకరయ్య, నేదూరి అభిలాష్ జెట్టి శేఖర్ గుజ్జే మనోహర్, రేగుల రాజ్ కుమార్, బొజ్జ నరేష్, మారుమొకం అనిల్ కుమార్, కనికరపు శ్రీనివాస్, దొబ్బల ప్రవీణ్, మహేష్.. మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, నయీమా నాసారి ఉన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు

**కరీంనగర్/చిగురుమామిడి/సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్)**

చిగురుమామిడి మండల కేంద్రంలో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీఎమ్మెల్యే సతీష్ కుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు ఆశించాలని కార్యకర్తలు నాయకులు అభిమానులు ఆకాంక్షించారు. రెండుసార్లు హుస్నాబాద్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, మండల నాయకులు మంకు శ్రీనివాస్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు ఆకవరంమతం శివప్రసాద్,నాయకుల పెనుకుల తిరుపతి,బెజ్జంకి రాంబాబు,మాజీ సర్పంచులు కానుగంటి భూమిరెడ్డి,బెజ్జంకి లక్ష్మణ్,సన్నిల్ల వెంకటేష్,బోయిని శ్రీనివాస్, అన్నాడు మల్లికార్జున్ రెడ్డి, తాటికొండ సందీప్ రెడ్డి, దేశిని రాజయ్య,నాగెల్లి రాజిరెడ్డి, ఎండి సర్వర్ పాషా, పెసరి మొగిలి, బొట్ల రవి, బోయిని శంకర్,నిలుగొండ దశరథం, పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## మారుతున్న కాలానికి అనుగుణంగా వయో వృద్ధులు జీవన శైలీ మార్చుకోవాలి...

### వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ నెంబర్ 14567...

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో...



**మహబూబాబాద్ /గార్ల /అక్టోబర్1/అక్షరం న్యూస్...**

మారుతున్న కాలానికి అనుగుణంగా సీనియర్ సిటిజన్స్ (వయో వృద్ధులు) వీలుంటే తమ జీవనశైలిని మార్చుకోవాలని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. మహబూబాబాద్ జిల్లా,కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, జిల్లా వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా సీనియర్ సిటిజన్స్ (వయోవృద్ధులు) తమ జీవన శైలిని మార్చుకోవాలన్నారు. స్మార్ట్ ఫోన్, కంప్యూటర్, ల్యాప్టాప్, తదితర ఆన్లైన్ సేవలు వినియోగించుకుంటే తమ పని తాము చేసుకున్నట్లు ఉంటుందని వీలున్న వయోవృద్ధులు సేవలను వినియోగించుకోవాలన్నారు.ప్రతి ఒక్కరూ సీనియర్ సిటిజన్స్ లను గౌరవించాలని, వారి ద్వారానే మనందరం ప్రస్తుతం ఉన్నామని తెలిపారు.సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 1 వరకు ఈ వారోత్సవాలు నిర్వహించడం జరిగిందని, వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన సీనియర్ సిటిజన్స్ గుర్తించి వారిని సన్మానించామ్మన్నారు. వారి గౌరవార్థం ప్రత్యేక ప్రతిజ్ఞ చేశారు. వయోవృద్ధులకు ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే వారి సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ 14567 కు కాల్ చెయ్యాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారిని వరలక్ష్మి, జడ్పీ సీఈవో నర్మద, అడిషనల్ డిఆర్డిఓ శాంతి కుమారి, సిడిపిఓలు శిరీష, కమల, విజయలక్ష్మి, ఎల్లమ్మ, లక్ష్మి, సంబధిత శాఖల సిబ్బంది చంద్ర శేఖర్, సాగంగం, తదితరులు పాల్గొన్నారు.

## ఏఈవోల సమస్యలను పరిష్కరించండి

### జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) అక్టోబర్ 01:**

జిల్లాలోని పన్నెండు మండలాల ఏఈవోలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఏఈవోల సంఘం గౌరవ అధ్యక్షురాలు కళ్యాణి మాట్లాడుతూ డిజిటల్ క్రాఫ్ట్ సర్వేర్ నిర్వహించడానికి గ్రామస్థాయిలో గ్రామ వ్యవసాయ సహాయకులు నియమించాలని కోరారు, అలాగే ఖాళీగా ఉన్నటువంటి ఏఈఓ లను భర్తీ చేయాలని చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారుజేఏసీ కార్యదర్శి నరసింహులు ట్రెజరర్ ప్రతిభతో పాటు ఏఈఓ లు తదితరులు పాల్గొన్నారు

## శిలాఫలకాన్ని తొలగించడం హేయం

### – మాజీ వార్డ్ మెంబర్ జల్లి వెంకటేష్





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 01/ అక్షరం న్యూస్ :**

అభివృద్ధికి బాటలు వేసిన ప్రజా ప్రతినిధులను కనుమరుగు చేసేలా అధికారులు వ్యవహరించడం తగదని జల్లి వెంకటేష్ ముదిరాజ్ వ్యాఖ్యానించారు. స్థానికంగా పనుల వివరాలు తెలిపే శిలాఫలకాన్ని తొలగించారు. ఇటువంటి చర్యలకు అధికారులు పాల్పడటం బాధాకరమని వివరించారు. అధికారంలో ఉన్న సమయంలో తాము వేసిన అభివృద్ధి శిలాఫలకాన్ని తీసి చెత్తకుప్పలో పడేయడం దారుణమని నార్సింగి మాజీ వార్డు సభ్యులు జల్లి వెంకటేష్ ముదిరాజ్ మండిపడ్డారు. తమను అవమానపరచాలనే ఉద్దేశ్యంతోనే అధికారులు శిలాఫలకాన్ని పగులగొట్టి చెత్తకుప్పలో పడేశారని అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు ముత్యాల బాలమ్మ ఇంటి నుంచి ఫణిభూషణ్ ఇంటి వరకు మంచినీటి పైపులైన్, సీసీ రోడ్ల పనులకు రూ.11 లక్షల నిధులతో 2019 లో ప్రస్తుత ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఆనాటి నార్సింగి సర్పంచ్ ప్రసన్న అశోక్ యాదవ్, వార్డు సభ్యులుగా ఉన్న తామందరం కలిసి శంకుస్థాపన చేశామని గుర్తు చేశారు. నేడు అభివృద్ధి పనుల పేరుతో శిలాఫలకాలను తీసి చెత్తకుప్పలో పడేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. తమను అవమానపరిచే ధోరణితోనే ఇలా చేశారన్నారు. నార్సింగి మున్సిపల్ అధికారులు శిలాఫలకాలను పగులగొ ట్టి చెత్తకుప్పలో పడేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శిలాఫలకాలు ఉంటే, అధికారులకు కలిగిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. వాటితో ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేనప్పుడు తొలగించడం ఎంత వరకు సబబు అని అన్నారు. వెంటనే నార్సింగి మున్సిపల్ అధికారులు శిలాఫలకాలు తొలగించిన చోటనే ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రవాణా సమస్యలు లేకుండా చూస్తాం

### – ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 01/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజలకు రవాణా సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో హెచ్ ఆర్ డి సి ఎల్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. అందులో భాగంగా నియోజకవర్గంలో హెచ్ ఆర్ డి సి ఎల్ ఆధ్వర్యంలో వేసే రోడ్ల పనులపై ఆయన చర్చించారు. ప్రధానంగా శంషాబాద్ నార్సింగి మున్సిపాలిటీలలో రోడ్డు పనులకు రూ.200.25 కోట్లు, శంషాబాద్ రైల్వే క్రాసింగ్ నుంచి ధర్మగిరి వరకు రూ. 60 కోట్లు, శంషాబాద్ బస్ స్టాప్ నుంచి వయాసిస్ ఇంటర్నేషనల్ స్కూల్ రాళ్లగూడ రోడ్డుకు రూ.48 కోట్లు, ఎన్ హెచ్ 44 జంక్షన్ నుంచి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు, నార్సింగి మున్సిపల్ లింక్ రోడ్డు కలుపుతూ ఓఆర్జి సర్వీస్ రోడ్డు మంచిరేవుల వద్ద రూ.13 కోట్లు, నియో పోలీస్ లేఅవుట్ కోకాపేట్ నుంచి పైప్ లైన్ లింక్ రోడ్డు రూ.35 కోట్లు, లింకు రోడ్డు కనెక్టింగ్ బీరప్ప దేవాలయం నుంచి పైప్లైన్ రోడ్డుకు రూ.8.25 కోట్లు పనులను ఆయన అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన రవాణా వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఈ విక్రం, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమంత్ రావు, ఏఈ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి యజమానులు సందేహాలను నివృత్తి చేసుకోవాలి

### – రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 01/ అక్షరం న్యూస్ : మూసీ రివర్ బెడ్ లో నిర్మాణాలు ఉండి నివాసం ఉంటున్న ఇంటి యజమానులకు ఏదైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకునేందుకు రాజేంద్రనగర్ ఆర్డీవో కార్యాలయంలో తెలుసుకోవాలని ఆర్డీవో వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ తహశీల్దార్ కార్యాలయం రాజేంద్ర నగర్ లో గ్రివెన్స్ సెల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు ప్రజలు తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు.

## అమ్మవారి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి

### – ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 01/ అక్షరం న్యూస్ :**

గాయత్రి మాత అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్ అన్నారు. మంగళవారం వెంకటేశ్వర కాలనీలో గాయత్రీ మాత ఆలయం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరు కావడంతో ఆయనను ఆలయ కమిటీ చైర్మన్ బి ఉపేంద్ర నాథ్ రెడ్డి ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెంకటేశ్వర కాలనీ ప్రజల కోసం ఈ ఆలయ నిర్మాణం ఆధ్యాత్మికతను, సమాజంలో సద్బుద్ధిని ప్రేరేపించే కేంద్రంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తలారి మల్లేశ్, కౌన్సిలర్లు రామకృష్ణ రెడ్డి, శైలజ, వందన నాగేశ్, లావణ్య, పద్మారావు, నవీన్, షైక్ ఆరిఫ్, ఆరిఫ్ భాయ్, బషీర్ , ఎ. రాజు, జయరాజ్, భానుచందర్, లక్ష్మి, శివ గంగా, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

### ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటే పూల వేడుక బతుకమ్మ

### పాఠశాల ప్రిన్సిపాల్‌బీ అప్పాల సమ్మయ్య





**కరీంనగర్/ చిగురుమామిడి /అక్టోబర్ 01 (అక్షరం న్యూస్)**

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మ ను పేర్చి పాఠశాలలో విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయురాలు బతుకమ్మ ఆటలు ఆడారు. బతుకమ్మ పాటల మధ్య ఆడి పాడారు. పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సమ్మయ్య మాట్లాడుతూ.. తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపమే బతుకమ్మ పండుగని, తెలంగాణ బతుకమ్మ పండుగ కు ఎంతో విశిష్టత ఉందన్నారు. ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటే పూల వేడుక బతుకమ్మ పండగని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కున సంపత్, ఉపాధ్యాయులు అప్పా ల మంజుల, కూన రమ్య, సంధ్య, జేరిన బేగం, జ్యోతి, సంగీత, శైలజ, సన, సమత, సావిత్రి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రుణమాఫీపై బీఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు: కురుమ సాయిబాబా

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 1/అక్ష రంన్యూస్:**

రుణమాఫీపై బీఆర్ఎస్ పార్టీ త ప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటని ఎల్లా రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కు రుమ సాయిబాబా అన్నారు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరు ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూగత పది సం వత్సరాల కాలంలో బీఆర్ఎస్ పార్టీ అధికా రంలో ఉండి రైతులకుకనీసంలక్ష రూపాయ లరుణమాఫీచేయలేదని రుణమాఫీపై త ప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటని అ న్నారు సోమవారం గాంధారి మండలంలో చేపట్టిన రైతు మహాధర్నాలో టిఆర్ఎస్ పా ర్టీ నాయకులురైతురుణమాఫీపై సోయి లే కుండామాట్లాడారని కాంగ్రెస్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక రైతురుణమాఫీచేయలేదని బూటకపు మా టలుచెబుతూ రైతులకుతప్పుదోవ పట్టించ డంసరికాదనిఅన్నారుసీఎం రేవంత్ రెడ్డి ఇ చ్చినమాటప్రకారం మొదటి విడత లక్ష రూ పాయలురెండోవిడతలక్షన్నరరూపాయలు మాఫీ చేసి మూడో విడత రెండులక్షలరుణ మాఫీకార్యచరణ కొనసాగుతుందని తెలి పారుకాంగ్రెస్ పార్టీనినమ్మి ప్రజలు అధికా రాన్ని కట్టబెట్టారని పేద రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు ఈ కార్య క్రమంలో ఎల్లారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి మాజీజడ్పిటిసి సామె ల్ నాయకులు శ్రీనివాస్ రెడ్డిమంచిర్యాల వి ద్యాసాగర్ శకావత్ అలీ రవీందర్ సాయి బాబా ఆశమెల్ల శ్రీనివాస్ బాలరాజ్ మాజీ సర్పంచ్ లు సాయిలు రవి బాలరాజు మల్లే ష్ పర్వయ్య గ్రామ అధ్యక్షులు సంజీవులు నాగరాజు సల్మాన్ సంజీవ్ రెడ్డితదితరులు పాల్గొన్నారు



# ఒక్కేసి పువ్వేసి చందమామ...

## నేటి నుండి బతుకమ్మ వేడుకలు . నేడు 'ఎంగిలిపూల బతుకమ్మ' తొమ్మిది రోజులు ఊరూవాడ సంబురాలు

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -01(అక్షరం న్యూస్ )**


కుటుంబ సభ్యులందరిని ఒక దగ్గరకు చేర్చి ప్రకృతితో మమేకమయ్యేలా చేసే పండుగ బతుకమ్మ. అనుబంధాలను కలుపుతూ సంప్రదాయాలను నేర్పించే పండుగ ఇది. నేటి నుంచి బతుకమ్మ పండుగ సంబరాలు మొదలు కాబోతున్నాయి.తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా ప్రకృతి నుంచి లభించిన పువ్వులను పూజించే పండుగ బతుకమ్మ పండగ.

ఎంగిలి పూల వేడుకలతో ఆరంభం

నేడు ఎంగిలి పూల బతుకమ్మతో ఈ ఉత్సవాలు ప్రారంభమవుతాయి. తొమ్మిది రోజులపాటు ఈ ఉత్సవాలు సాగుతాయి. చివరిరోజు సద్దుల బతుకమ్మతో ఉత్సవాలు ముగుస్తాయి. ఈ వేడుకల్లో పసుపు కుంకుమలు కాపాడే చల్లని తల్లిగా గౌరిదేవి బతుకమ్మల రూపంలో పూజలందుకుంటుంది. గతంలో తెలంగాణ పల్లెలకే పరిమితమైన బతుకమ్మ వేడుకలు నేడు పల్లెలు, పట్టణాలే కాక వీ దేశాల్లో ఘనంగా జరుపుకుంటున్నారు. ప్రభుత్వం సైతం బతుకమ్మల
ప్రాశస్త్యాన్ని గుర్తించి వేడుకలకు అన్ని రకాలుగా తోడ్పటు అందిస్తుంది

రంగు రంగుల పువ్వులు

గ్రామీణ ప్రాంతాల్లో పొలాల గట్ల వెంబడి దొరికే గడ్డి పూల దగ్గర నుంచి బంతి, చామంతి, గులాబీ పూల వరకు అన్నింటినీ బతుకమ్మలో పేర్చుకుంటారు. ఈ తొమ్మిది రోజులు పూల పండుగ చూసేందుకు రెండు కళ్ళు సరిపోవు. పెళ్ళయిన ఆడపిల్లలు తమ పుట్టింటికి వచ్చి బతుకమ్మ సంబరాలు చేసుకుంటారు. తంగేడు, గునుగు, చామంతి, బంతి, సీత జడ, గుమ్మడి పువ్వులతో పాటు అనేక రంగు రంగుల పూలు ఇందులో ఉపయోగిస్తారు


తొమ్మిది రోజులపాటు సంబురాలు

తెలంగాణలో బతుకమ్మ సంబురాలను తొమ్మిది రోజులు తొమ్మిది రకాల పేర్లతో జరుపుకుంటారు. తొలిరోజు ఎంగిపూల బతుకమ్మ, రెండో రోజు అటుకుల బతుకమ్మ, మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగోరోజు సన్నబియ్యం బతుకమ్మ, ఐదో రోజు అట్ల బతుకమ్మ, ఆరోరోజు అలిగిన బతుకమ్మ, ఎడోరోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిగో రోజు వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మగా వేడుకలు జరుపుతారు. ప్రదానంగా బతుకమ్మ సంరంబంలో ఎంగిలిపూలు, సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతాయి. తొమ్మిది రోజులపాటు జరిగే వేడుకల్లో గౌరి దేవికి రోజుకోరీతిలో ప్రసాదాలు సమర్పిస్తారు

పురాణాల ప్రకారం,

మహిషాసురుడు అనే రాక్షసుడు ప్రజలందరినీ పట్టి పీడిస్తుంటే.. తన నుంచి రక్షించమని ప్రజలందరూ దేవతకు చేసే పూజలే బతుకమ్మ అని కొందరు చెబుతారు. మరో కథనం ప్రకారం.. కైలాస నాథుడు గంగను తన తలపై పెట్టుకోవడంతో.. అందరూ తననే పూజిస్తున్నారంటూ పార్వతీ దేవి కినుక వహించింది. అప్పుడు తల్లి పార్వతీ దేవిని ఓదార్చి గంగమ్మ మీద నిన్ను పూల తెప్పలా తేలిపోతూ ఉన్నప్పుడు పూజించేలా చేస్తానని మాట ఇచ్చిందట. అందుకే అప్పటి నుంచి ప్రతి ఏటా పూల బతుకమ్మగా మారిందని పురాణ కథల ద్వారా తెలుస్తోంది.

## భద్రాచలం బార్ అధ్యక్షులు గా కోట దేవదానం ప్రమాణ శ్రీకారం..



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 1 /అక్షరం న్యూస్ :**

భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కోట దేవదానం మంగళవారం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేజిస్ట్రేట్ మీసాల వెంకటేశ్వరరావు పాల్గొనగా సీనియర్ న్యాయవాది మాదిరెడ్డి రమణారావు అధ్యక్షత వహించారు. అధ్యక్షులుగా ఎన్నికైన కోట దేవదానం ను సీనియర్ న్యాయవాది కె.శ్రీమన్నారాయణ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా బార్ ప్రెసిడెంట్ కోట దేవదానం మాట్లాడుతూ తనకు అప్పచెప్పిన బాధ్యతలు బాధ్యతాయుతంగా నెరవేర్చడానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తెలియజేశారు.బార్ అభివృద్ధి కి తోడ్పాటు అందిస్తానని అన్నారు. బార్ ప్రెసిడెంట్ కోట దేవదానం నూతన ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ గా కె శ్రీమన్నారాయణ ,రేపాక కృష్ణ కుమారి,దన్నాల రాము,శర్మ, మోహన్ కృష్ణ,పులుసు తరుణి, తాత లలిత,సింగం శ్రీధర్,సున్నం రమేష్,కుంచాల రమేష్ ,అరుణ శ్రీ,రెహమత్, సాధనపల్లి సతీష్ ను నియమించారు..ఈ సమావేశానికి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ , ఉపాధ్యక్షురాలు ఎం వి రమణ ,ప్రధాన కార్యదర్శి పూసల శ్రీనివాస చారి ,సంయుక్త కార్యదర్శి విద్యాధరి ,కోశాధికారి బండారు రమేష్ ,సీనియర్ న్యాయవాదులు నందూరి శ్రీనివాస్ రావు,కొడాలి శ్రీనివాసన్,మాజీ ప్రభుత్వ లాయర్లు గుడపర్తి నాగరాజు సాల్మన్ రాజ్ ,పడిసిరి శ్రీనివాస్,న్యాయవాది పామరాజు తిరుమలరావు పాల్గొన్నారు,ఈ సమావేశంలో ఎన్నికల అధికారి నందూరి శ్రీనివాస్ రావు అధ్యక్షులుగా ఎన్నైకైన్ కోట దేవదానం కు ధ్రువపత్రం అందించారు.ఈ సంవత్సరం మార్చి నెల లో జరిగిన బార్ ఎన్నికలలో అధ్యక్ష స్థానానికి పోటీ చేసిన ఇరువురు అభ్యర్థులుకు చేరి 49 ఓట్లు రాగా మొదటి ఆరు నెలలు టి చైతన్య బాధ్యతలు నిర్వహించగా ,అక్టోబర్ నుండి మార్చి 2025 వరకు కోట దేవదానం అధ్యక్షత పదవి నిర్వహించనున్నారు కోర్ట్ సిబ్బంది,కోర్ట్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలను ప్రోత్సహించాలి



**ఓదెల/పెద్దపల్లి అక్టోబర్ 01(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రోజున సెక్టార్ మీటింగు ఆశా డే నిర్వహించారు ఈ సమావేశంలో పి హెచ్ సి డాక్టర్ సాయబేజి ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన అంశాలలో జరిగిన అభివృద్ధి గురించి అదే విధంగా ఏ విధమైన లోటుపాట్లు ఉన్నాయో వాటిని త్వరగా పూర్తిచేయాలని ఆశ వర్కర్లకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలను పెంచే విధంగా గర్భిణీ స్త్రీలకు సూచనలు సలహాలు ఇవ్వాలని వారికి ఎటువంటి సమస్య ఉన్న త్వరగా స్పందించి ఆ సమస్యలను తీర్చే విధంగా ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని సూచించారు. ఆయుష్మాన్ భారత్ కార్డు యొక్క ఉపయోగాలను ప్రజలకు సూచించి వాటి సేవలను ఎలా ఉపయోగించుకోవాలో పూర్తిగా వివరించాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి గురువారం ఆరోగ్య మహిళా క్యాంపు నిర్వహించడం జరుగుతుందని మండలంలోని మహిళలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. 13 సంవత్సరాల పైబడిన మహిళలకు సంబంధించిన జనరల్ ఎగ్జామినేషన్ బ్రెస్ట్ క్యాన్సర్,ఓరల్ క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ గురించి అవగాహన కల్పించి మహిళలకు సంబంధించిన రక్త పరీక్షలు చేయడం జరుగుతుందని.సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వివిధ గ్రామాల ఆశా వర్కర్లు,ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## నవోదయ లో 9 వ, 11 వ తరగతి లో ప్రవేశం కి దరఖాస్తు ఆహ్వానం

### -దరఖాస్తు లకు చివరి తేదీ అక్టోబర్ 30 వ తేదీ

**చొప్పదండి/ కరీంనగర్, అక్టోబర్ 01 (అక్షరం న్యూస్ )**

కేంద్ర ప్రభుత్వ ఆధీనం లోని కరీంనగర్ జిల్లా చొప్పదండి లోని పీఎమ్ శ్రీ జవహర్ నవోదయ పాఠశాల లో 9 వ తరగతి, 11 వ తరగతి లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేశారు.ప్రస్తుత విద్యా సంవత్సరము 2024 - 2025 లో 8 వ తరగతి చదువుతున్న వారు 2025-2026 లో 9 వ తరగతి లో, ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న వారు 2025-2026 విద్యా సంవత్సరములో ఇంటర్ మొదటి సంవత్సరములో ప్రవేశం కి చివరి తేదీని అక్టోబర్ 30 వ తేదీ గా నిర్ణయించారు. విద్యార్తులు ఆయా తరగతుల్లో ప్రవేశముకి ఆన్ లైన్ లో నమోదు చేసుకోగలరని నవోదయ ప్రిన్సిపాల్ పీ. మంగతాయారు తెలిపారువీటికి ప్రవేశ పరీక్ష 2025 వ సంవత్సరము ఫిబ్రవరి ఎనిమిదివ తేదీన జరుగును. ఈ యొక్క అవకాశాన్ని ఆయా తరగతుల విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరు.

## వేస్ట్ టు ఆర్ట్ 2024 జిల్లా కాంపిటీషన్లో భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి ప్రతిభ



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ అక్టోబర్ 1/ అక్షరం న్యూస్ : డిస్ట్రిక్ట్ కలెక్టరేట్లో జరిగినటువంటి స్వచ్ఛత హి సేవ 2024 లో భాగంగా "వేస్ట్ టు ఆర్ట్ ప్రజెంటేషన్ 2024" కార్యక్రమం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల భద్రాచలం నందు ప్రథమ సంవత్సరం ఏఈటి గ్రూప్ నందు చదువుతున్న కే. రామ్ చరణ్ ద్వితీయ బహుమతి కైవసం చేసుకున్నందుకు గాను ఇన్చార్జి ప్రిన్సిపల్ డి సుధాకర్ రెడ్డి , క్లాస్ ఇంచార్జెస్ జీ.బాలకృష్ణ మరియు పి.ఆనంద్ బాబు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని అభినందించారు.. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో విజయాలు సాధించాలని విద్యార్థిని ప్రశంసించి%శీ%చారు...

## ఘనంగా బొడ్డెమ్మ తల్లి నిమజ్జనం పోయిరా బొడ్డెమ్మ పోయిరావమ్మా



**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 01(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామంలో బొడ్డెమ్మ పండగ సందర్భంగా పుట్టమన్ను తెచ్చి బొడ్డెమ్మను తయారుచేసి రకరకాల బొట్లతో అలంకరించి ప్రతిరోజు రకరకాల పువ్వులు తెచ్చి బొడ్డెమ్మ ఆటను కోలాహాలంగా తొమ్మిది రోజులు ఆడి మంగళవారం సాయంత్రం బొడ్డెమ్మ తల్లిని నీటిలో నిమజ్జనం చేశారు పోయిరా బొడ్డెమ్మ పోయిరావమ్మా నిద్రకు నూరేళ్లు నీకు వేయి ఏండ్లు నిన్ను కన్న తల్లికి నిండు నూరేళ్లు అని భక్తి పాటలతో వెళ్లి నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు సెనవేనా సరోజన పని మాధవి బొడ్డుపల్లి రాజవ్వ పలకల విజయ నల్లగొని రమ దేవి-కోట్టూరి పద్మ నాగపురి సాంబ కొత్త రెడ్డి రాధా పల్లెర్ల లక్ష్మి నాగపురి సమత బొంగోని అనిత తో పాటు చిన్నారులు పాల్గొన్నారు

## పారిశుద్ధ కార్మికుల విధులపై ఆకట్టుకున్న డాక్యుమెంటరీ



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ అక్టోబర్ 1/ అక్షరం న్యూస్ : భద్రాచలం గ్రామ పంచాయతీల పరిధిలో రోజు పలు సవాళ్ల నడుమ విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు వారు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సాధక బాధకాలపై సోమవారం భద్రాచలం ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులు డాక్యుమెంటరీ రూపంలో ప్రదర్శనలు ఇచ్చారు. ఐటిసి వావ్ (ఈ-శ్రీ ) ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ డాక్యుమెంటరీ ప్రదర్శనను నిర్వాహకులు (ఐటీసీ వావ్) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పారిశుధ్య కార్మికులు రోజువారి ఇంటింటికి వెళ్లి తడి చెత్త పొడి చెత్త సేకరణ, ఆటోలు, ట్రాక్టర్లలో చెత్తను డంపింగ్ యార్డులకు తరలించే విధానం, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రజలకు పంచాయతీ సిబ్బంది మధ్య పలు చోట్ల వాగ్వాదం జరగటం, అవి కాస్త అధికారుల వద్దకు చేరడం, అధికారులు ఇరువురికి సర్ది చెప్పడం, గ్రామ పంచాయతీ సిబ్బంది పట్ల ఉన్న చిన్న చూపు ఇలా తదితర అంశాల పై విద్యార్థులు ఇచ్చిన ప్రదర్శనలు పలువురుని అబ్బురపరిచాయి. పారిశుధ్య కార్మికులు పాత్రల్లో పోషించిన విద్యార్థినిలు సాక్షాత్తు పంచాయతీ కార్మికులు లాగానే జీవించారు. రోజువారి పారిశుద్ధ కార్మికుల జీవన విధానం వారు ప్రజల కోసం చేస్తున్న శ్రమను డాక్యుమెంటరీలో వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన వాటిలో ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి విద్యార్థినికి ప్రశంస పత్రాలను నిర్వాహకులు అందజేశారు.. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ కాలశాల ప్రిన్సిపాల్ పద్మావతి, డా. స్పందన, ఐటీసీ వావ్ సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రమ్య, ఫీల్డ్ కోఆర్డినేటర్లు సౌజన్య, రాజేశ్వరి, గ్రామపంచాయతీ సిబ్బంది చంద్రశేఖర్, సూపర్వైజర్లు, ఆటో డ్రైవర్లు, హెల్పర్లు, సిఆర్పిలు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు



**చొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 01 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి మండలం లోని వెదురుగట్ట గ్రామంలో ముందస్తు బతుకమ్మ సంబరాలను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు . పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి వేడుకలు ప్రారంభించినారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థులు విద్యతో పాటు సంస్కృతిక కార్యక్రమంలో ముందుండాలని , ప్రకృతి ని ఆరాధించే గొప్ప సంస్కృతి మనదన్నారు విద్యార్థులకు బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థినిలు రంగురంగుల ముగ్గులు వేసి అందంగా తీర్చి దిద్ది తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను పెట్టి ఆడిపాడారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జ్యోతి ,ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి ఉపాధ్యాయులు లక్ష్మణ చారి ,ఎల్లయ్య .కల్పనదేవి ,మధుసూదన్ ,వెంకటస్వామి ,శ్రీనివాస్ ,అనిత ,మహేష్ ,బాగ్యలక్ష్మి , అంగన్ వాడి టీచర్ రమాదేవి తో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## విశ్వ భారతి విద్యానికేతన్ లో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు



**ఓదెల/పెద్దపల్లి అక్టోబర్ 01(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని జీలకుంట విశ్వ భారతి పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా అక్టోబర్ 2 నుండి ప్రభుత్వ సెలవులు ఉన్నందున పిల్లలకు పాఠశాలలోనే ముందస్తుగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు రకరకాల పూలతో ఎంగిలిపూలను అలంకరించి బతుకమ్మను ఆడి పాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు

## ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో వయోవృద్ధులకు ఘనంగా సన్మానం

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 1/ అక్షరం న్యూస్ :**

పట్టణం లోని ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి భద్రాచలం గౌరవ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
అతిథులుగా భద్రాచలం ప్రముఖ డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు, డాక్టర్ బి సుబ్బరాజు, డాక్టర్ ఈటె ఉదయ్, భద్రాచలం రోటరీ అధ్యక్షులు ధారా బాలాజీ రావు తదితరులు హాజరయ్యారు ఎం.ఎల్.ఎ వెంకట రావు మరియు అతిథుల చేతుల మీదుగా 16 మందిని శాలువలతో పూలదండలతో బొకేలతో సన్మానించారు, రామచంద్రాచార్యులు, సుబ్బరాజు, పంపన సత్యనారాయణ. చలవాది శ్రీనివాస్, ఐలయ్య, పొ ట్టా బత్తుల సత్యనారాయణ, శ్రీమతి రాజేశ్వరి, ఎంఏ జానకమ్మ, సోంపాక సీత, అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు లను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సమావేశమునకు హాజరైన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు డాక్టర్ బి సుబ్బరాజు డాక్టర్ ఈటె ఉదయ్ రోటరీ అధ్యక్షులు ధారా బాలాజీ రావు లను ఘనంగా శాలువలతో పూలదండలతో బొకేలతో మెమెంటోలు ఇచ్చి సన్మానించారు శాసనసభ్యులు డాక్టర్ వెంకటరావు మాట్లాడుతూ వృద్ధాప్యం కారాదు శాపం అని తెలుపుతూ వృద్ధులకు వృద్ధులకు పిల్లలనుండి వృద్ధులు చిన్న పలకరింపుకు చూస్తారని కావున వారిని దయతో చూడాలని అన్నారు. అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వాలు ప్రతి మండల కేంద్రంలో వృద్ధులనకు ఉచిత వైద్య సహకారం అందించాలన్నారు, ఆర్టీసీ బస్సుల్లో రాయితీ సీనియర్ సిటి లకు రాయితీలు ఇవ్వాలని , రైల్వేలలో సీనియర్ సిటిజనులకు పెంచవలసింది పోయి కరోనా అనంతరం పూర్తిగా రద్దు చేశారన్నారు. వీటిని పునర్ధరించాలని అన్నారు. పెన్షనర్స్ ప్రధాన కార్యదర్శి కేసులు ప్రసాద్ డి కృష్ణమూర్తి వై మంగయ్య సుబ్బయ్య చౌదరి రాజబాబు మాదిరెడ్డి రామ్మోహనరావు దీకొండ వెంకటేశ్వర్లు శివప్రసాద్ ఐవీ సత్యనారాయణ వి బదరీనాథ్ ఆర్టిసి నాయకులు ముత్తయ్య డిఎస్ఎన్ రెడ్డి. టెలికం నాయకులు. మరియు పోస్టల్ డిపార్ట్మెంట్ వారు జిసిసి వారు తదితరులు పాల్గొన్నారు.




## దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న రామగుండం శాసనసభ్యులు ఠాకూర్ మక్కాన్ సింగ్- మనాలి దంపతులు

**జ్యోతి నగర్ అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

: రామగుండం కార్పొరేషన్ పరిధి గోదావరిఖని కళ్యాణ్ నగర్ లోని దేవి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్-మనాలి ఠాకూర్ దంపతులు పాల్గొన్నారు. అమ్మవారిని ప్రతిష్టించేందుకు ప్రతిమ తీసుకు వస్తున్న సమయంలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నవరాత్రి ఉత్సవాలలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనలో ఉండాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ భక్తులకు ప్రజలకు సూచించారు. అదేవిధంగా నియోజకవర్గం ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలతో పాటు దుర్గాదేవి భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.



## క్రాంతి విద్యాలయంలో బతుకమ్మ సంబరాలు

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం / అక్టోబర్ 1/ అక్షరం న్యూస్ :**

సాంప్రదాయాలకు ప్రతీకగా గుర్తించే బతుకమ్మ వేడుకను భద్రాచలం పట్టణంలోని క్రాంతి విద్యాలయంలో బతుకమ్మ సంబరాలు.. తెలంగాణ సంస్కృతి క్రాంతి విద్యాలయంలో మంగళవారం కరస్పాండెంట్ సమత శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. బుధవారం నుండి పాఠశాలకు దసరా సెలవులు కావడంతో ముందుగానే చిన్నారులతో పాఠశాల యజమాన్యం బతుకమ్మ సంబరాన్ని జరిపింది ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చుకొని ఆటపాటలతో అలరించారు. దీంతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం క్రాంతి విద్యాసంస్థల డైరెక్టర్ సోమరౌతు శ్రీనివాస రావు మాట్లాడుతూ, బతుకమ్మ అంటే బతకనిచ్చే అమ్మ అని, ఈ సృష్టి ద్వారా ప్రసాదించబడిన మన జీవితం పంచభూతాలైన ప్రకృతి శక్తుల వల్ల కులమతాలకు అతీతంగా సాఫీగా సాగిపోతుందన్నారు. ప్రకృతిని శక్తిగా భావించి పూజిస్తామన్నారు . ఆ శక్తి స్వరూపమే బతుకమ్మ అని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఐ . హేమ శిల్ప అధ్యాపక అధ్యాపకేతర బృందంతో పాటు విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం ప్రజలే చూసి భయపడే పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నది



**– మాజీ మంత్రి కొప్పుల**

**లిఇది బిఆర్ ఎస్ పార్టీ సమస్య కాదు...**

**ఇది లక్షల మంది రైతుల సమస్య**

**... రైతులందరికీ రుణమాఫీ వర్తింపచేయాలి**

**.,.. అదనపు కలెక్టర్కు వినతి పత్రం**

**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 1 అక్షరం న్యూస్‌బీ**

పెద్దపల్లి జిల్లా సంబంధించిన దాదాపు లక్షమంది రైతులకు రుణమాఫీ కాలేదో చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ గారు అందుబాటులో లేకపోవడం తో అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ ని కలిసి జిల్లా రైతుల ఆవేదనను వ్యక్తం చేసి, ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని వినతి పత్రాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అందించారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ , పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, మాజీ జెడ్పిటిసి గంట రాములు, నాయకులు దాసరి ఉష, మార్కు లక్ష్మణ్, మాజీ ఎంపీపీలు నునేటి సంపత్, బాలాజీ రావు, నాయకులు బండారి శ్రీనివాస్, అన్ని మండలాల మండల అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ రైతుబంధు కన్వీనర్లు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున రైతు సోదరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ దాదాపుగా ఈ పెద్దపల్లి జిల్లా మొత్తం మీద రుణమాఫీ కావలసిన రైతుల సంఖ్య 1 లక్ష 52 వేల 184 కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది 51,393 మంది రైతులకు రుణమాఫీ కావలసి ఉంది ఈ పెద్దపల్లి జిల్లా లోనే కానీ రేవంత్ రెడ్డి ఖమ్మం లో మీటింగ్ పెట్టి ఏమన్నాడు. రాష్ట్రంలో మొత్తం మంది రైతులకు రుణమాఫీ జరిగిపోయింది. మా ప్రభుత్వం గొప్పగా చేసినమని స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారని గుర్తు చేశారు..కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పై ఇప్పుడు లెక్కకు లేని ఆంక్షలు పెడుతోందని అన్నారు..!ఇది ఈ పెద్దపల్లి జిల్లా కు సంబంధించిన విషయం కాదు..! రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రకటించింది 49 లక్షల మందికి ఎంతమందికి ఇచ్చింద్రు రుణమాఫీ 23 లక్షల 25 వేల మంది ఇచ్చింద్రు..! మిగిలిన రైతుల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి తొమ్మిది నెలలు గడుస్తోంది.. ఒక్క స్కీం అయిన సరిగా అమలు జరగడం లేదు గుర్తు చేసారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రుణమాఫీ, రైతుభరోసా, మహిళలకు ఇచ్చే 2500, ముసలవ్వలకు ఇచ్చే 4 వేలు, 500 రూపాయల బోనస్, కళ్యాణ లక్ష్మీ తులం బంగారం, ఇవన్నీ ఎక్కడికి పోతాయి.అన్ని మాయ మాటలు, దొంగ మాటలు, దగుల్బాజీ మాటలు, ఒక వైపు హైడ్రా పేరు మీద హైదరాబాద్ ను కూర్చుంటున్నారు..! ముఖ్యమంత్రికి దయలేదు..కరుణ లేదు.ఆనాడు ఈ రేవంత్ రెడ్డి నువ్వే చెప్పావు కదా ఒక నిర్మాణాన్ని కూలగొట్టే ముందు దానికి చట్టాలు ఉన్నాయి.. ఒకవేల రెగ్యులరైజ్ చేయాలనుకుంటే కూడా చేయవచ్చు అని చెప్పావు కదా అని కొప్పుల ఈశ్వర్ గుర్తుచేశారు..! ఇప్పుడు వేరే దేశం ఇంకో దేశం పై దాడి చేసినట్లు దొంగల్లాగా తెల్లవారుజామున ఎవరు లేని సమయంలో హైడ్రా పేరు తో ఇండ్లను కూల కొడుతున్నావు ఇదో నీకు న్యాయమా..? నీ తప్పుడు నిర్ణయాల వల్ల ఎన్ని కుటుంబాలు రోడ్డున పడ్డారు... లక్షల మంది ఆవేదనలు వినపడటం లేదా అని ప్రశ్నించారు..?10 సంవత్సరాల కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ఇలాంటి పరిస్థితి ఉందా..తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 23 సార్లు  డిల్లీ పోయచ్చింద్రు.. ఈరోజు కూడా డిల్లీ లోనే ఉన్నాడు ఏం సాందించిండో తెలియదు..?.కెసిఆర్ గారు చెప్పింద్రు మోసపోతే గోస పడతరని, కాని ఎవరు నమ్మలేదు కాంగ్రెస్ పార్టీ చెప్పిన అబద్ధాలను నమ్మి ఓటు వేస్తిరి, ఇప్పుడు రాష్ట్రంలో అస్తవ్యస్తమైన పరిపాలన నడుస్తోందన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో రెసిడెన్షియల్ హాస్టల్లు నాష్టమైపోయాయి.. లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధాకారం అయిపోయింది..ఆసుపత్రి పోతే మందులు లేవు.. కెసిఆర్ పాలనలో ప్రసవాలు 80 శాతం ప్రభుత్వం ఆసుపత్రిలో జరిగాయి.. ఈరోజు 33 శాతానికి తగ్గిపోయాయని అన్నారు.ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం ప్రజలే చూసి భయపడే పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నది.ఈ రాష్ట్రంలో దుర్మార్గమైన పాలనా కొనసాగుతున్నది. దీనికి చరమగీతం పాడాలంటే తప్పకుండా రైతు లోకమంతా ఏకం కావాలి.ఇది బిఆర్ఎస్ పార్టీ సమస్య కాదు. ఇది లక్షల మంది రైతుల సమస్య.. ఈ రాష్ట్రలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజల సమస్య కాబట్టి ఈ దుర్మార్గమైన ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.ఈ వేడుకగా ఇది అంతం కాదు ఆరంభం అని కొప్పుల ఈశ్వర్ ముఖ్యమంత్రి ని హెచ్చరించారు..రైతు ఏడ్చినా రాజ్యం ఎన్నడూ కూడా బాగుపడలేదు. ఈ రాష్ట్రంలో రైతులను ఏడిపిస్తున్నావు..కాంగ్రెస్ ప్రభుత్వం ఓ పాపకారి ప్రభుత్వం అని ప్రజలకు తెలిసిపోయింది..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా రైతులకు న్యాయం చేయాలని కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేసారు.

## మదర్ తెరిస్సా కాలేజీలో బతుకమ్మ వేడుకలు

**పెద్దపల్లి రూరల్ అక్టోబర్ 1 అక్షరం న్యూస్‌బీ**



దసరా ఉత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక మదర్ తెరిసా ఇంజనీరింగ్ కాలేజీలో డిప్లమా విద్యార్థినిలు మరియు ఉపాధ్యాయులు ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు సంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల బతుకమ్మలను కళాత్మకంగా పేర్చి బతుకమ్మలతో కళాశాలకు చేరుకొని ఆటపాటలతో సందడి చేశారు మన సంస్కృతి సంప్రదాయాలను గుర్తు చేసుకుంటూ బతుకమ్మ పాటలతో బతుకమ్మ ప్రాధాన్యం తెలియజేశారు, ఈ సందర్భంగా డైరెక్ట్ నవత మేడం గారు విద్యార్థులకు బతుకమ్మ పాటలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అడవల్లి నవత గారు, ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, అకౌంట్ ఆఫీసర్ పవన్ కుమార్ , విభాగాధిపతులు ఇజాజ్, అనిల్, శశికాంత్,అర్షియమరియు అధ్యాపకులు నవ్య, భరత్ ,ఫాతిమా,శ్రావణిమొదలగువారు పాల్గొన్నారు.

## రాజీనామా ఎవరు చేయాలో సీఎం చెప్పాలే...

**– దేవుళ్లపై ఒట్టు పెట్టుకుని మోసం చేసిండ్లు– రాష్ట్రాన్నిఅల్లకల్లోలం చేస్తున్న రేవంత్ సర్కార్**

**– మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 1 అక్షరం న్యూస్‌బీ**

రుణమాఫీ విషయంలో ఎవరు రాజీనామా చేయాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రశ్నించారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు రైతులందరికి రుణమాఫీ చేయాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డీ తో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో జరిగిన కాంగ్రెస్ మీటింగ్‌లో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి రైతులందరికి రుణమాఫీ చేస్తున్నం మాజీ మంత్రి హరీష్‌రావు ఇక రాజీనామా చేయి అంటూ మాట్లాడారని, ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకుండానే గొప్పలు చెప్పుకుంటున్న సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు రుణమాఫీపై వినతిపత్రం ఇస్తామని తెలిసి జిల్లాలోని అనేక మంది రైతులు తరలివచ్చారని, ఏక్కెటి రాజయ్య అనే రైతు వచ్చిన తన రూ.35వేల రుణం మాఫీ కాలేదని చెప్తున్నాడని, దీనికి ఏమని సమాధానం చెప్తారని ఆయన ప్రశ్నించారు. ఆనాడు దేవుళ్లపై ఒట్లు పెట్టుకుని రైతులందరికి రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు అనేక మంది రైతులకు రుణమాఫీ చేయాలేదన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఏ వర్గానికి అన్యాయం జరుగకుండా పరిపాలన జరిగిందని, అలాంటి పాలనలో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి అధికారంలోకి వచ్చిన చరిత్ర కాంగ్రెస్‌పార్టీదేనన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి పరిపాలన రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తోందని, ఏ ఒక్క వర్గం సంతృప్తిగా లేదన్నారు.ఇందిరమ్మ రాజ్యం అంటే కేవలం కాంగ్రెస్ పార్టీ పెద్దలే సంతోషంగా ఉండటమేనా అని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీలో కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలు సైతం అసంతృప్తిగా ఉన్నారని, వారికి పథకాలు అందడం లేదన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి కళ్లు తెరిచి ప్రజలకష్టాలను గుర్తించాలని ఆయన హితవుపలికారు.

## వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి

**.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష లిలిసీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి**

**లిలిఅంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ -01 అక్షరం న్యూస్**



వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, వయోవృద్ధులు తెలియజేసిన సమస్యలలో జిల్లా యంత్రాంగం పరిధిలోని సమస్యలను సంపూర్ణంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, ఇతర సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని వయో వృద్ధులను గుర్తించి వారికి ఐడి కార్డులు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వృద్ధులు తమ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం పనితీర పట్ల ఏదైనా సలహాలు ఉంటే తెలియజేయాలని, వాటిని సానుకూల దృక్పథంతో తీసుకొని పాటించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వయో వృద్ధులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని, నలుగురితో స్నేహ పూర్వకంగా ఉండాలని, వీలైనంత వరకు తమ పనులు తామే చేసుకోవాలని నవ్వుతూ ఉండాలని కలెక్టర్ కోరారు. సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.అంతకుముందు జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ద్వారా గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాల వివరాలను, వృద్ధులకు చట్టాలపై సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు వివరించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు చట్టాలలో చేయవలసిన మార్పులపై, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తమ అభిప్రాయాలను సభా దృష్టికి తీసుకొని వచ్చారు.అనంతరం వయో వృద్ధులను జిల్లా కలెక్టర్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, వయోవృద్ధులు, వయో వృద్ధుల ఆశ్రమాలు నిర్వహించు నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో స్వచ్ సర్వేక్షన్ స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం

**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 01 అక్షరం న్యూస్**



పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద ట్రినిటీ డిగ్రీ విద్యార్థులచేత నృత్యప్రదర్శన ఫ్లాష్ మొబ్ చెత్తపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి మరియు శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా,మనోహర్ హాజరయ్యారు ఈసందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది మున్సిపల్ చైర్ పర్సన్ పావురాలను ఎగురవేసి ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ ప్రజలు తమ ఇండ్లలో వెళ్లే చెత్తను తడిపొడి చెత్తగా వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని అన్నారు రోడ్ల పైన చెత్త వేయరాదని ప్రతి ఒక్కరు గమనించాలని పట్టణ ప్రజల అవగాహన కోసం ట్రినిటీ డిగ్రీ విద్యార్థులతో చక్కటి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అలాగే పెద్దపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదామని ప్రజలు మున్సిపల్ సిబ్బంది విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు కార్యక్రమాన్ని నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అలాగే ట్రినిటీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నీతరెడ్డికి మరియు వారి యాజమాన్యానికి ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా మిత్రులకు మరియు పోలీసు వారికి ప్రతి ఒక్కరి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మేనేజర్ శివప్రసాద్ టిపిఎస్ వినయ్ జూనియర్ అసిస్టెంట్లు ఆరేపల్లి సురేందర్ దేవానంది రమాకాంత్ మున్సిపల్ సిబ్బంది ట్రినీటి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నీతరెడ్డి ట్రినిటీ కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు

## రైతులను నిలువునా ముంచిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం

**సమస్యలను పక్కదారి పట్టించేందుకే హైడ్రా డ్రామ..**

**మరింత ఉత్సాహంగా రెండో విడత సభ్యత్వం..**

**సమీక్షా సమావేశంలో బిజెపి నేత దుగ్యాల ప్రదీప్ కుమార్..**

**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 01 అక్షరం న్యూస్**



కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు కష్టాలు తీరుతాయని ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల వైపు కన్నెత్తి చూసిన పాపాన పోవడంలేదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ధ్వజమెత్తారు రెండో విడత సభ్యత్వ నమోదులో భాగంగా మంగళవారం జిల్లా కార్యాలయంలో సభ్యత్వ నమోదు ప్రముఖులతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా దుగ్యాల ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ రైతు రుణమాఫి 24గంటల కరెంటు హామీలు మాటలకే పరిమిత అయ్యాయని ఆరు గ్యారెంటీలు అటకెక్కాయయని విమర్శించారు హామీల అమలు విషయాన్ని పక్కదారి పట్టించడం కొరకే హైడ్రా డ్రామాకు రేవంత్ రెడ్డి తెరలేపారని ఆన్నారు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వదలబోమని అనుక్షణం వెంటాడుతామని ప్రదీప్ కుమార్ స్పష్టం చేశారు ఆచరణ సాధ్యం కానీ హామీలతో గద్దెనెక్కితే ఎలా ఉంటుందో ఇప్పటికే కాంగ్రెస్ నేతలకు అర్థం అయ్యిందని సినిమా క్లైమాక్స్ ప్రజలు చూపించబోతున్నారని ఎద్దేవా చేశారు జిల్లాలో ఇప్పటివరకు 20వేల సభ్యత్వ నమోదు పూర్తయ్యిందని రెండో విడతలో మరో 80 వేల సభ్యత్వాన్ని నమోదు చేయబోతున్నట్లు ప్రదీప్ కుమార్ తెలిపారు దేశ ప్రధాని నరేంద్రమోదీ తీసుకుంటున్న సాహసోపేతమైన నిర్ణయాలు విశ్వవ్యాప్తంగా ఉన్న యువతను ఆకట్టుకుంటున్నాయని దీంతో సభ్యత్వ నమోదులో యువత పెద్దమొత్తంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారని వివరించారు గత సభ్యత్వం కంటే మరింత ఎక్కువ మంది సభ్యులను చేర్చి రికార్డు సృష్టించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు ఈసమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సోగాల కుమార్ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి రామగుండం నియోజకవర్గ ఇంచార్జీ కందుల సంధ్యారాణి సోమారపు లావన్య సభ్యత్వ నమోదు జిల్లా ప్రభారీ ఆరుముల్ల పోషం సభ్యత్వ నమోదు జిల్లా మెంబెర్స్ క్యాతం వెంకటరమణ పోల్సాని సంపత్ రావు మచ్చగిరి రాము వివిధ మండలాల అధ్యక్షులు మండల ప్రభారీలు తదితరులు పాల్గొన్నారు

## ఎంబీఏ ఫలితాల్లో ట్రినిటీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 01 అక్షరం న్యూస్**



జేఎన్టీయూహెచ్ ఎంబీఏ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ట్రినిటీ ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఆదివారం ప్రకటించిన ఎంబీఏ ఫలితాలలో పెద్దపల్లి ట్రినిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులు జిల్లా మొదటి ర్యాంకులు సాధించి మరోసారి పెద్దపల్లి ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో నిలపడం జరిగింది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు భవాని 85శాతం సమీరా 75శాతం శరణ్య 75శాతం రమ్య 75శాతం  శిరీష 75శాతం సాధించి అగ్రస్థానంలో నిలిచినారు అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను మరెందరినో డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ ఏవో సురేష్ విభాగధిపతి డాక్టర్ ఆరిఫ్ అభినందించారు ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేషన్ మాట్లాడుతూ తమ యొక్క కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉన్నతమైన విద్యని తమ యొక్క అనుభవం మరియు నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయులచే బోధించడం ద్వారా విద్యార్థులు ప్రతిరోజు జరుగుతున్న పాఠాలను క్షుణ్ణంగా నేర్చుకోవడంతోపాటు ప్రతిరోజు విద్యార్థులకు డైలీ టెస్ట్ నిర్వహిస్తూ వారు ఉత్తమ ఫలితాలు సాధించడం కొరకు కార్యచరణ చేసి దాని ఆచరించడం ద్వారా రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్పులు సాధించడం హర్షించదగ్గ విషయమని అంతేకాకుండా తమ యొక్క కళాశాలలో చదువుతున్న మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 75శాతం పైన ఉత్తీర్ణత సాధించడం తమ యొక్క విజయంగా భావిస్తూ ఈ యొక్క ఘనతను మరియు ఉత్తమ ర్యాంకులను పెద్దపల్లి ప్రాంత తల్లిదండ్రులు గమనించవలసిందిగా ఈ సందర్భంగా కోరారు తమ యొక్క పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలను ఆదరించవలసిందిగా ఈ సందర్భంగా కోరారు ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పుష్పగుచ్చం ఇచ్చి అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాలల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేషన్ ఏవో సురేష్ హెచ్ఓడి డాక్టర్ ఆరిఫ్ డాక్టర్ కౌశల్య రామ్మోహన్ రెడ్డి రమేష్ శ్రీలత శ్రావణి సన అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థుల  పాల్గొన్నారు.

## నల్లమో లు రాజీవ్ రెడ్డికి డాక్టరేట్



**ఖమ్మం/ వైరా అక్టోబర్ 1 (అక్షరంన్యూస్)**
హైదరాబాదులో ఎడ్యుకేషన్ అండ్ సోషల్ ఇంక్లూషన్ ఏ స్టడీ ఆన్ ది క్రాస్ సెక్షనల్ ఎనాలసిస్ ఆఫ్ షెడ్యూల్ క్యాస్ట్ ఇన్ తెలంగాణ అంశంపై చేసిన పరిశోధనకు గాను హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ది సెంటర్ ఫర్ ది స్టడీ ఆఫ్ సోషల్ ఎక్స్కక్లూషన్ అండ్ ఇంక్లూసివ్ పాలసీ విభాగం నుండి రాజీవ్ రెడ్డి డాక్టరేట్ అందుకున్నారు. గతంలో కూడా రాజీవ్ రెడ్డి 2017 హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం నుండి రాజనీతి శాస్త్రంలో ఎంఏ 2018లో ఎంపీలు పూర్తి చేసి ప్రభుత్వ కేఎల్ యూనివర్సిటీ విజయవాడలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు.

## ఆంజనేయ స్వామి మందిరం లో హనుమాన్ చాలీసా పారాయణం



**ఖమ్మం/వైరా అక్టోబర్ 1 (అక్షరంన్యూస్)**
వైరా లో ని అలుగుల దగ్గర వున్న శ్రీ ఆంజనేయ స్వామి మందిరం లో హనుమాన్ భక్తులు మంగళవారం నాడు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. భక్తుల గోత్ర నామ లతో పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు పులిహోర తీర్ధ ప్రసాదా లు అందించారు. హనుమాన్ భక్తులు మిట్టపల్లి మహాలక్ష్మి రంగా వాసవి రాయల రోజా వనమా నిర్మల రంగా ఝాన్సీ మాదినేని సునీత తదితరుల పూజలు నిర్వహించారు.

## వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంబిబిఎస్ విద్యార్థినికి ఆర్థిక సాయం ..



**ఖమ్మం/వైరా అక్టోబర్ 1 (అక్షరంన్యూస్)**
వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పల్లిపాడు గ్రామానికి చెందిన ఎంబిబిఎస్ చదువుతున్న నిరుపేద విద్యార్థిని పానెం శ్రీ హరితకు పదివేల రూపాయలను వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతులమీదుగా వైరా సాయిబాబా మందిరంలో మంగళవారం అందించారు. అనంతరం ముచ్చర్ల లక్ష్మి కుమారి కి కుట్టు మిషన్ ను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ పేద నిరుపేద విద్యార్థులు ఆదుకోవడం వారి హాస్టల్ ఫీజు నిమిత్తం ఫీజులు నిమిత్తం విద్యార్థులను ఆదుకున్నామని నిరుపేద విద్యార్థులుకు సహాయం అందించడంలో వైరా లయన్స్ క్లబ్బులు అండగా ఉంటాయని మురళి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మరికంటి రామ్ గోపాల్ జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు మీల్స్ అంన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు తాటికొండ రాము కట్ల సురేష్ ఐదో వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత తదితరులు పాల్గొన్నారు.

## 2నుండి అక్టోబర్ 14 వరకు స్కూళ్లకు దసరా సెలవులు



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ అక్టోబర్ 1(అక్షరం న్యూస్)**
గంగారం మండలం లోని తెలంగాణ ప్రభుత్వం అక్టోబర్ 2 నుండి దసరా సెలవులను అధికారికంగా ప్రకటించింది. 13 రోజులు సెలవులు ఉంటాయని స్పష్టం చేసింది. అక్టోబర్ 2న గాంధీ జయంతితో సెలవులు ప్రారంభం కానున్నాయి. అక్టోబర్ 14 వరకు సెలవులు ఉండగా అక్టోబర్ 15న స్కూళ్లు పునః ప్రారంభంకాను న్నాయి నేటి నుండి వరుసగా 13 రోజులు సెలవులు రావడంతో విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి సొంత గ్రామాలకు వెళ్ళనున్నారు.మే 25న తెలంగాణ ప్రభుత్వం అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. దానికి అనుగుణంగా ప్రభుత్వం సెలవులను ప్రకటించింది. షెడ్యూల్‌లో ఎలాంటి మార్పులు చేయకుండా.. 13 రోజులు సెలవులను ప్రకటించింది అటు ప్రైవేట్ స్కూళ్లు కూడా పేరెంట్స్‌కు సెలవుల గురించి సమాచారం ఇస్తున్నారు. హాస్టళ్లలో ఉన్న విద్యార్థులు ఇళ్లకు వెళ్లడానికి సిద్ధం అవుతు న్నారు తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాలల్లో మంగళవారం బతుకమ్మ సెలబ్రేషన్స్ జరపనున్నట్టు యాజమా న్యాలు వెల్లడించాయి. అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నాయి. స్కూళ్లలో ఈరోజు జరిగే బతుకమ్మ సెలబ్రేషన్స్‌కు విద్యార్థులు రెడీ అవుతున్నారు మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం కూడ సెలవులను ప్రకటించింది. అక్టోబర్ 03 నుండి అక్టోబర్ 13 వరకు దసరా సెలవులు ప్రకటించింది. అన్ని విద్యా సంస్థలు సెలువులు ఇవ్వాలని అదేశించింది.

## ఏన్కూర్ లో జడ్పీహెచ్ఎస్ బతుకమ్మ సంబరాలు...



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 1 (అక్షరంన్యూస్)**
జెడ్పిఎస్ ఏనుకూరులో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది అని ప్రధానోపాధ్యాయులు కే సైదయ్య తెలిపారు. రేపటి నుండి పాఠశాలకు దసరా సెలవులు కనుక నేడు బతుకమ్మ సంబరాలను నిర్వహించుకోవడం జరిగిందని అందరు విద్యార్థులు విద్యార్థులు ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ సంబరాలలో పాఠశాల ఉపాధ్యాయులు రాఘవరావు, రాధా కృష్ణ ,శ్రీధర్, పుల్లయ్య ,శంకర్రావు, రాంబాబు, విజయలక్ష్మి, కస్తూరి , వర్జిన్య సులోచన, హతి రామ్ ,కృష్ణవేణి విద్యార్థులు పాల్గొన్నారు.

# వెంగన్నపేట గ్రామంలో వరి పంటలను సందర్శించిన... శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 1 (అక్షరంన్యూస్)**
కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కే. రవికుమార్, శాస్త్రవేత్త డా. వి. చైతన్య మరియు తల్లాడ మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్ , వ్యవసాయ విస్తరణ అధికారి కుమారి త్రివేణి తల్లాడ మండలం లోని వెంగన్నపేట గ్రామంలో వరి పంటను సందర్శించి రైతులకు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఈ సందర్భంగా రైతులకు ఈ రకంగా సూచనలు పాటించాలని 1.వరి: ప్రస్తుత వాతావరణం లో అగ్గి తెగులు ఆశించే అవకాశం ఉన్నందున, గమనించినట్లయితే నివారణకు గాను, ట్రైసైక్లోజోల్‌౦మా%శీ%కోజెబ్ 2.5 గ్రా లేదా ఐసోప్రోతయోలిన్ 1.5 మి. లి లేదా కాసుగామైసిన్ 2.5 మి.లి, లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.కొన్ని పొలాల్లో బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగింది.ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంటనే పైపాటుగా నత్రజని ఎరువును వేయడం తాత్కాలికంగా నిలిపివేయాలి.ఈ తెగులు పూర్తిగా నివారించడానికి ఎలాంటి మందులు లేవు అని రైతులు గమనించాలి. ఈ తెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లైతే కొంతవరకు వ్యాప్తిని నివారించడానికి రాగి ధాతు శిలీంధ్రనాశిని అనగా కాపర్ హైడ్రాక్సైడ్ 2.0గ్రా. ౦ (స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ 0.4 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి దుబ్బు చేసే దశలో ఉన్న వరి పైర్లలో పిచికారి చేయాలి. అలాగే వరి పంట పూతదశలో ఉన్నప్పుడు కాపర్ శిలీంధ్రనాశినులను పిచికారి చేయరాదు. ముఖ్యంగా ఈ తెగులు సమగ్ర యాజమాన్య చర్యలలో భాగంగా అఖరి దఫాగా పొటాష్ ఎరువును (15-20 కిలోలు/ ఎకరానికి) వర్షాలు తగ్గిన తర్వాత వేయాలి.వరిలో సుడిదోమను గమనించడం జరిగిందివిస్తారంగా వర్షాలు కురిసి మరియు గాలిలో అధిక తేమ శాతం, ఉక్కపోత వాతావరణం ఉండటం లాంటి పరిస్థితులలో సుడిదోమ ఉధృతిని గమనించడం జరిగింది. చివరి దఫా నత్రజని ఎరువులు వేసే రైతులు సుడిదోమ ఉధృతిని బట్టి నత్రజనిని 20-25 కిలోలు మించి వేయరాదు.ముఖ్యంగా అంకురం నుండి చిరుపొట్ట దశలో దోమ ఉధృతిని దోహదపడే క్లోరోపైరిఫాస్, ప్రొఫెనోఫాస్ మరియు సింథటిక్ పైరిథ్రాయిడ్ మరియు బయో మందులను ఆకుముడత పురుగు నివారణకు పిచికారి చేసినట్లైతే సుడిదోమ ఉధృతి ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. వాటి బదులుగా ఎసిఫేట్ లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా ఫ్యూబెండమైడ్ లేదా క్లోరాంట్రానిలిప్రోల్ వంటి మందులను వాడాలి.్ దోమ ఉధృతిని బట్టి పొలాన్ని అడపా దడపా అరగట్టాలి. ఈ పురుగు పిల్ల దశలో (తెల్లని దోమలు మొక్కల మొదళ్ళ వద్ద) గమనిస్తే బ్యుప్రోఫెజిన్ 1.6 మి.లీ. లేదా ఎసిఫేట్ ౦ ఇమిడాక్లోప్రిడ్ మిశ్రమ మందు 1.5గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.లిపిల్ల మరియు పెద్ద పురుగులు కలిపి దుబ్బుకి 20-25 దోమలు ఉన్న దశలో డైనోటెఫ్యూరాన్ 0.4గ్రా లేదా పైమెట్రోజైన్ 0.6గ్రా. లేదా ట్రైఫ్లూమెజోఫైరిమ్ 0.485 మి.లీ. లేదా ఎథిప్రోల్ ౦ ఇమిడాక్లోప్రిడ్ 0.25 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పొలంలో నీటిని తగ్గించి పాయలు తీసి మొక్కల మొదళ్ళు తడిచేలా పిచికారి చేస్తే దోమ ఉధృతి బాగా తగ్గుతుంది.లిఅదేవిధంగా వరిలో ఆకు చుట్టు పురుగు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగింది. ఈ పురుగుని గమనించినట్లయితే సస్యరక్షణలో భాగంగా తొలిదశలో ఏసిఫేట్ 1.5 గ్రా లేదా కార్టప్ హైడ్రాక్లోరైడ్ 2గ్రా లేదా క్లోరంట్రానిలిప్రోల్ 0.3 మి.లి లేదా ఫ్లబెండియామైడ్ 0.25 గ్రా లేదా 0.1 మి.లి , లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలిశాస్త్రవేత్తలు ఏవో తాజుద్దీన్ తెలియజేశారు.

## మున్నేరు వంతెన మీద నుంచి కిందకు దూకిన వ్యక్తిని ఆసుపత్రి తరలించిన ట్రాఫిక్ పోలీసులు..



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 1 (అక్షరంన్యూస్)**
ఖమ్మం రూరల్ మండలం రాజీవ్ గృహ కల్ప ప్రాంతానికి చెందిన పారుపల్లు ఉమేశ్ (22 %ఎతీం%) అనే వ్యక్తి వ్యక్తిగత కారణాలతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకునేందుకు నగరంలోని కరుణగిరి మున్నేరు వంతెన పై నుంచి కిందకు దూకుడు. తానే మున్నేరు నీటి నుండి ఈత కొట్టుకుంటూ కాలు కు తగిలిన గాయలతో బయటకు రావడంతో స్థానికులు కరుణగరి మున్నేరు వంతెన వద్ద ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన వంతెన కిందకు వెళ్లి గాయపడిన వ్యక్తి ని ప్రాథమిక చికిత్స చేసి ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. హెూటల్ లో వంట మాస్టర్ గా పనిచేస్తున్నట్లు సమాచారం.

## అన్నారుగూడెం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వరద బాధితులకు ప్లేట్లు వితరణ.



**ఖమ్మం / తల్లాడ/ అక్టోబర్ 1 (అక్షరంన్యూస్)**
అన్నారుగూడెం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ప్లేట్లను పంపిణీ చేశారు. సుమారు 450 ప్లేట్లను అన్నారుగూడెం సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు చేతుల మీదగా ఖమ్మం వరద బాధితులకు అందించారు. ఈ సందర్భంగా వీటిని ప్రత్యేక వాహనములో ఖమ్మంకు తరలించి మున్నేరు వరద బాధితులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ గోవింద్ శ్రీనివాసరావు, కోసూరి వేలాద్రి, సుంకర నాగేశ్వరరావు, సుధ రామారావు, గోవిందు శ్రీను (మందుల కొట్టు), పడాల వెంకటేశ్వరరావు, మద్దెబోయిన పంపాద్రి, సుంకర వేలాద్రి, కోసూరి రామారావు, సుంకర నరేష్, పులి రాజేష్, తోట వెంకటేశ్వరరావు, గోవిందు ప్రభాకర్ రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తల్లాడ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచిత బస్ పాస్ మేళ..

**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 1 (అక్షరంన్యూస్)**




గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2 బుధవారం ఉదయం 9 గంటల నుండి తల్లాడ రైతు వేదిక నందు 50% రాయితీతో కూడిన బస్ పాసులను తల్లాడ లయన్స్ క్లబ్ వారి ఆర్థిక సహకారంతో దివ్యాంగులకు ఉచితంగా అందించనున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి ఒక ప్రకటన తెలిపారు. అర్హులైన దివ్యాంగులందరికీ 50% రాయితీతో కూడిన బస్ పాస్ లను ఉచితంగా అందించనున్నట్లు ఆమె తెలిపారు. అర్హులైన దివ్యాంగులు అందరూ సదరం సర్టిఫికెట్ జిరాక్స్ , ఆధార్ కార్డు జిరాక్స్ , ఒక పాస్ ఫోటో తీసుకుని వచ్చి బస్ పాస్ ను పొందవచ్చునని అన్నారు.దివ్యాంగులు ఈ పాసులతో పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్, డీలక్స్ బస్సులలో 50% రాయితీతో ప్రయాణించవచ్చునని, మండల పరిధిలోని అర్హులైన దివ్యాంగులందరూ లయన్స్ క్లబ్ తల్లాడ వారి ఆర్థిక సహాయంతో అందించే ఈ పాసులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## విద్యుత్ ఉద్యోగులు ప్రధాన సమస్యలపై డైరెక్టర్ హెచ్ఆర్ కు టిఆర్.వీకే.ఎస్ వినతి



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ అక్టోబర్.01/అక్షరం న్యూస్**
విద్యుత్ ఉద్యోగులు ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కేటీపీఎస్ 5, 6 దశల ఏడవ దశ లలో జరుగుచున్న పనులను పరిశీలించడానికి విచ్చేసిన టిజి జెన్కో డైరెక్టర్ హెచ్ఆర్ అజయ్ ను కేటిపిఎస్ గెస్ట్ హౌస్ నందు టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జెన్కో కార్యదర్శి చారుగుండ్ల రమేష్ ఆధ్వర్యంలో కార్మిక నేతలు కలిసి వినతిపత్రం అందజేశారు. ఇట్టి సమస్యలపై డైరెక్టర్ హెచ్ఆర్ మాట్లాడుతూ నా పరిధిలో ఉన్న సమస్యలను అతి త్వరలో పరిష్కరిస్తానని, బోర్డు పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కారం జరుగుటకు నా వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చినారు .ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. శ్రీనివాస్ ,జెన్కో ఉపాధ్యక్షులు ధర్మపురి నాగేశ్వర రావు, జెన్కో అసిస్టెంట్ సెక్రెటరీస్ తోట అనిల్ , బొల్లి వెంకట రమణ , కేటిపిఎస్ 7 వదశ రీజనల్ అధ్యక్షులు తోట కోటేశ్వర్ రావు ,రీజనల్ కార్యదర్శి ముత్యాల రాంబాబు, రీజనల్ ట్రెజరర్ అచ్చ కోటిలింగం,5,6 దశల రీజనల్. అధ్యక్షులు కురిమెళ్ళ రవి కుమార్ ,కార్యదర్శి ఎం. డి సుభాని ,రీజనల్ ట్రెజరర్ పి. విజయ్ శంకర్ , రీజినల్ నాయకులు కాలువ రవికుమార్ యాదవ్, సంపత్ ,బ్రాంచ్ నాయకులు మహ్మద్ పఠాన్ ఖాన్, ఖమ్మం శ్రీను , ఎం.డి.అమిన్, వైటీపీఎస్ రీజనల్ అధ్యక్షులు మల్లెల వీరనారాయణ ఆర్టిజన్ నాయకులు పిట్టల సతీష్ , యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోత్కపల్లి లో గీత కార్మికునికి గాయాలు..



**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 01(అక్షరం న్యూస్)**
ఓదెల మండలం లోని పోత్కపల్లి గ్రామానికి చెందిన నగునూరి శ్రీనివాస్ గౌడ్ అనే గీతా కార్మికుడు ప్రమాదవశాస్తు ఈత చెట్టుపై నుంచి పడి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం కలు గీతా కార్మికుడు వృత్తిలో భాగంగా ఈత చెట్టు ఎక్కి గీస్తుండగా మోకు జారి కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో శ్రీనివాస్ గౌడ్ నడుం బాగం లో తీవ్రమైన గాయాల అవడంతో ఈ ప్రమాదం గమనించిన తోటి గీతా కార్మికులు 108 కు సమాచారం అందించగా మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రభుత్వం స్పందించి వెంటనే నిరుపేదైన గీత కార్మికుడికి ఎక్షగ్రెసియా ప్రకటించి గీతా కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు కోరారు.

## లిబతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ సతీమణి మనాలి ఠాకూర్




**జ్యోతి నగర్ అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
రామగుండం నియోజకవర్గం 7వ డివిజన్ పవర్ హౌస్ కాలనీ లో స్పెక్ట్రా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, 6వ డివిజన్ బాల త్రిపుర కిడ్స్ స్కూల్లో బతుకమ్మ సంబరాల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ సతీమణి మనాలి ఠాకూర్ పాల్గొన్నారు. టీచర్లు పిల్లలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.
రాజ్ ఠాకూర్ సేవ సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక స్ఫూర్తిని సూచిస్తుందిబతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక స్ఫూర్తిని సూచిస్తుంది బతుకమ్మ సందర్భంగా గౌరమ్మను పసుపు రంగు పూలతో పేర్చి తొమ్మిది రోజుల పాటు ఆటపాటలాడి పూలను నీటిలో వదులుతారు. బతుకమ్మ సంబరాలు మన తెలుగు రాష్ట్రంలో సంప్రదాయ పద్ధతిగా మహిళలు ఉత్సాహంగా సంబరాలు జరుపుకుంటారు.ఇక్కడి స్కూల్ పిల్లలు సంప్రదాయ పద్ధతిలో వారి మధ్యలో బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది. రానున్న రోజుల్లో పిల్లలు మంచిగా చదువుకొని భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్పెక్ట్రా స్కూల్ ప్రిన్సిపాల్ న్యాతని సాయి లీల , శ్యామ్,స్కూల్ ఉపాధ్యాయులు మరియు కాంగ్రెస్ నాయకులు కార్పొరేటర్ వెగోళపు రమాదేవి శ్రీనివాస్,డివిజన్ అధ్యక్షుడు యం డీ నాజీముద్దీన్, కంకణాల మౌనిక రాజు, బాదం వసంత, ఆరీఫ్,సతీష్,విశాల్,వినోద్,అక్బర్,ఓదెలు, రంజిత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా అతి వృద్ధ విశ్రాంత పోలీసు అధికారులకు సన్మానం.....



**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 1 (అక్షరంన్యూస్)**

మంగళవారం ఖమ్మం కవిరాజనగర్ లోని శ్రీ సాయిబాబా దేవాలయం ఫంక్షన్ హాల్ లో విశ్రాంత పోలీసు అధికారుల సంఘం ఆధ్వర్యంలో అతివృద్ధ విశ్రాంత పోలీసు అధికారులకు అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణల ఆధ్వర్యంలో సన్మానించారు. స్వాతంత్రానికి ముందు1939-1945 మధ్య జన్మించిన 15 మంది విశ్రాంత పోలీసు అధికారులను ఘనంగా సన్మానించారు .శరత్ మాక్స్ విజన్ కంటి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటుచేసి 200 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం ఇంటికి, మంచానికే పరిమితమైన వారిని అసోసియేషన్ గుర్తించి వారికి సన్మాన చేయడం మంచి పరిణామం అని ఇంకా కొంతకాలం వారి ఆయుష్షును పెంచినట్లు అయిందని అన్నారు. సన్మాన గ్రహీతలైన వృద్ధ విశ్రాంతి పోలీస్ అధికారులు మాట్లాడుతూ తమ సహచరుల మధ్య ఘనంగా సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని ఇది తమకెంతో ఉత్సాహాన్ని నింపిందని ఆనంద భాష్పాలు నింపుకున్నారు. సమాజానికి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. విశ్రాంత ఎస్పై మరియు ఎక్స్ ఎమ్మెల్యే ఎల్ రాములు నాయక్ అసోసియేషన్ అభివృద్ధికి ఒక లక్ష రూపాయలు, పోలీసు వెంకన్న 50 వేల రూపాయలు మరియు కార్పొరేటర్ మందడపు మనోహర్ రావు రెండు లక్షల విలువైన సామాగ్రిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎస్పి, అదనపు ఎస్పీలు, డిఎస్పీలు టీ జనార్ధన్, ఎస్పీ ప్రతాపరెడ్డి, బిల్లా అశోక్ కుమార్, ఆర్ సాయి బాబా కే నర్సయ్య, ఆకుల వెంకయ్య మరియు కార్యనిర్వాహక సభ్యులు ఎస్ సంజీవరావు, కే సోమయ్య, జయకర్ బాబులు పాల్గొన్నారు.

## జాతీయ యువజన ఉత్సవాలలో యస్.బి.ఐ.టి. విద్యార్థుల హవా..



**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 1 (అక్షరంన్యూస్)**

జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా, జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో యస్.బి.ఐ.టి. విద్యార్థులు సైన్స్ మేళా విభాగంలో జాతీయ స్థాయి విజేతలుగా నిలిచారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయటానికి ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయని, యస్.బి.ఐ.టి. విద్యార్థులు సైన్స్ మేళా విభాగంలో ప్రధమ మరియు ద్వితీయ స్థానాలను గెలుచుకోవడం ఎంతో హర్షనీయమని తెలిపారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి మాట్లాడుతూ మా విద్యార్థుల ప్రాజెక్టులు సాంకేతికతను నవ సమాజ శ్రేయస్సుకు వినియోగపడేలా రూపొందించడం గర్వనీయమని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్ కుమార్, వివిధ విభాగాల అధిపతులు విద్యార్థులకు అభినందనలను తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ జి. ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, డా" యన్. శ్రీనివాసరావు, డా" కె. అమిత్ బింధాజ్, డా" జె. రవీంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుబతుకమ్మ పండుగ వేడుకలు



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-**

వెల్గటూర్ మండలంలోని కుమ్మరిపల్లె ఆదర్శ పాఠశాల,జూనియర్ కాలేజీలో ముందస్తు బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.నేటి నుంచి పాఠశాలకు సెలవు కావడంతో ముందస్తు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడే విధంగా రంగురంగుల దుస్తులు ధరించి, బతుకమ్మ పేర్చి, నృత్యాలు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ క్రిష్ణ ప్రసాద్,మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీటి సహాయకులకు శిక్షణ తరగతులు



**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 01(అక్షరం న్యూస్)**

ఓదెల మండల పరిషత్ సమావేశ మందిరంలో గత రెండు రోజుల నుండి మండలంలో ఉన్న 22 గ్రామాల నీటి సహాయకులకు శిక్షణ తరగతులను నిర్వహించారు ఈ సందర్భంగా సందర్భంగా మిషన్ భగీరథ ఈ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న మంచినీటి వసతులు నీటిలో క్లోరి వేషన్ మరియు పైప్ లైన్ లీకేజీలు మూడవది ఎలక్ట్రికల్ స్టార్టర్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు అదేవిధంగా గ్రామంలో ఉన్న చేతి పంపులు బోర్ వెల్స్ రిపేరు శిక్షణ తరగతులను నిర్వహించారు చివరి రోజు మంగళవారం శిక్షణ పొందిన నీటి సహాయకులకు సర్టిఫికెట్స్ అందజేశారు ఈ కార్యక్రమంలో మిషిని భగీరథ. ఈఈ శ్రీనివాస్ డి ఈలు సతీష్ అనిల్. ఏ ఈ సంధ్య వివిధ గ్రామాల నీటి సరఫరా సహాయకులు పాల్గొన్నారు.

# యాజమాన్యమే కంపెనీకి వచ్చిన లాభాల్లో నుంచి బడా ఖానా ఏర్పాటు చేయాలి

**సింగరేణి లో రాజకీయ జోక్యాన్ని మాని గుర్తించిన మైన్స్ కు అనుమనుతులు తెండి.**
**గుర్తింపు సంఘం పై పనికి మాలిన ఆరోపణలు, విమర్శలు చేస్తే సహించేది లేదు.**
**గుర్తింపు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజకుమార్ లు.**



**జ్యోతి నగర్ అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సింగరేణి లో బడా ఖానా పేరు తో కార్మికుల వేతనాల నుండి ఎలాంటి డబ్బులు రికవరీ చేయొద్దని, యాజమాన్యమే కంపెనీ కి వచ్చిన లాభాల్లో నుండి దసరా పండుగ సందర్భంగా బడా ఖానా ఏర్పాటు చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రెస్ మీట్ లో వారు పాల్గొని మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి లాభాలు వాటా ప్రకటన చేసిన సంధర్బంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సింగరేణి కి లాభాలు వచ్చినందున కార్మికులు అంతా కలిసి బడా ఖానా ఏర్పాటు చేసుకోండని అంటే, చేయండని గుర్తింపు సంఘం గా సరే అన్నామని, కానీ యాజమాన్యం బడా ఖానా పేరు తో కార్మికుల వేతనాల నుండి 300 నుండి 500 వరకు రికవరీ చేయడాన్ని ఏఐటియుసి వ్యతిరేకిస్తుందని వారు పేర్కొన్నారు. ఒకవేళ రికవరీ ఐతే అట్టి డబ్బులు కార్మికుల కు వాపస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి లో గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మితిమీరిన రాజకీయ జోక్యం పెరిగిందని, దీని వల్ల గుర్తింపు సంఘం ఏఐటీయుసి ప్రాదాన్యత ను గుర్తించకుండా యాజమాన్యం అవినీతి కి తెరలేపిందని వారు ఆరోపించారు. యాజమాన్యం రాజకీయ జోక్యాన్ని, అవినీతి ని అరికట్టాలని, లేకుంటే ఏఐటియుసి అవినీతికి, రాజకీయ జోక్యానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి లో గుర్తించిన కొత్త మైన్స్ కు అనుమతులు ఇవ్వాలని, అందుకు కోల్ బెల్ట్ ప్రజాప్రతినిధులు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని, లేకుంటే తెలంగాణ లో సింగరేణి మనుగడ కొనసాగడం ప్రశ్నార్థకమని వారు పేర్కొన్నారు. సింగరేణి లో ఏఐటియుసి పోరాటాల వల్లనే లాభాల్లో వాటా, దీపావళి బోనస్ హక్కులను సాధించడం జరిగిందని, ఏ ముఖ్యమంత్రో, ప్రధాన మంత్రో సింగరేణి కార్మికులకు ఇవ్వలేదని వారు అన్నారు. లాభాల్లో వాటా ప్రకటన పై తెలిసి, తెలియని కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి పై విమర్శలు చేయడం సిగ్గు చేటని, వాస్తవాలు తెలుసుకోకుండా కార్మికుల ను తప్పుదోవ పట్టించడం సరైంది కాదని వారన్నారు. సింగరేణి లో నిజాయితీ గల అధికారులను వేదింపులకు గురి చేస్తూ, యాజమాన్యం అవినీతిని ప్రోత్సహిస్తుందని, దీనిని మానుకోవాలని వారు సూచించారు. సంస్థ పది కాలాల పాటు మనుగడ కొనసాగాలంటే కొత్త గనులు ప్రారంభించాలని, అధిక కాంట్రాక్టీకరణ వల్ల సంస్థ కు నష్టం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఇటీవల ఓసిపి 5 లో, ఎల్లందులో ప్రైవేటు వారు సమ్మె చేయడం వల్ల ఉత్పత్తి ఐన బొగ్గు సరఫరా నిలిచిపోయిందని వారు తెలిపారు. యాజమాన్యం ఇప్పటికైనా అధిక కాంట్రాక్టకరణకు ప్రాధాన్యత ఇవ్వకుండా కంపెనీ చే బొగ్గు ఉత్పత్తి, సరఫరా ఉండాలని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు కే.సారయ్య, వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

జిడికె 11ఏ ఇంక్లయిన్ లో గేట్ మీటింగ్.కాగా జిడికె 11వ ఇంక్లయిన్ లో జరిగిన గేట్ మీటింగ్ లో ఏఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో ఏఐటియుసి పోరాటాల వల్లనే కార్మికుల హక్కులు సాధించడం జరిగిందని, ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న హక్కులు ఉదాసీనంగా రాలేదని, సమ్మెలు చేసి ప్రతి హక్కును సాధించుకోవడం జరిగిందని, ఏలాంటి పోరాటాలు చేయని కార్మిక సంఘాల నాయకుల మాటలు కార్మికులు గుడ్డిగా నమ్మి మోసపోవద్దని, ఆందోళన కు గురి కావద్దని ఆయన సూచించారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు ఎల్లా గౌడ్, ఆరెల్లి పోషం, ఎం.సంపత్, ఎం.ఎ.గౌస్, సిద్దమల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన ముందస్తు బతుకమ్మ సంబరాలు



**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 01 అక్షరం న్యూస్**

గాయత్రి విద్యానికేతన్ లో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థినిలు రంగు రంగుల పూలతో అలంకరించి తెచ్చిన బతుకమ్మలు అందరినీ ఆకర్షించాయి ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని శతాబ్దాలుగా జరుపుకుంటున్న బతుకమ్మ పండగ అనేది మన తెలంగాణ సంస్కృతికి ప్రతీక అన్నారు ఎంగిలి పూల బతుకమ్మతో మొదలుకొని సద్దుల బతుకమ్మ వరకు ఇలా తొమ్మిది రోజుల పాటు తొమ్మిది రకాలుగా బతుకమ్మని పూజిస్తారని ఈ పండగ అనేది వర్షాకాలపు చివరిలో శీతాకాలపు తొలి రోజులలో వస్తుందని అన్నారు ఈ రోజులలో విరివిగా దొరికే తంగేడు గునుగు బంతి చామంతి తదితర పూలని తెంపి బతుకమ్మలు పేర్చి మహిళలంతా వాటి చుట్టూ చేరి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ లయబద్ధంగా ఆడుతూ పాడుకునే పాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు ప్రేమ స్నేహం బంధుత్వం ఆప్యాయతలు భక్తి అన్నీ వ్యక్తపరుస్తారని తెలిపారు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉందని బతుకమ్మ తయారీలో వాడే అన్ని పూలు ఔషధ గుణాలు కలిగి ఉంటాయని అన్నారు ఇలా మహిళలు ప్రకృతి సౌందర్యాన్ని అద్భుతమయిన రంగురంగుల పువ్వులతో కీర్తిస్తూ బతుకమ్మ పండుగను జరుపుకుంటారు అని తెలంగాణ ఉద్యమంలో కూడా బతుకమ్మ పాత్ర ఎంతో విశిష్టమైందని ఉద్యమ సందర్భాల్లో బతుకమ్మతో ఊరేగింపులు చేసిన తెలంగాణ ప్రజలు తమ తమ అస్తిత్వాన్ని సగర్వంగా ప్రకటించుకున్నారని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థినీలు ఉపాధ్యాయినీలతో కలిసి లయబద్ధంగా బతుకమ్మ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మరియు ప్రత్యేక అతిథి అయిన ప్రముఖ కళాకారిణి సామాజిక కార్యకర్త రజితా పవిత్రన్ లు విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయ బృందానికి పోషకులు ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలిపారు ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్ రజియుద్దీన్ ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పోషకులు పాల్గొన్నారు

## కేటీఆర్ పై దాడిని ఖండించిన..భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్

## ఇందిరమ్మ రాజ్యం అంటూనే గూండాగిరి..!

**శేరిలింగంపల్లి అక్టోబర్ 1 అక్షరం ప్రతినిధి**

శేరిలింగంపల్లి భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మూసి నిర్వాసితులను కలిసేందుకు వెళ్తున్న కాన్వాయ్ పై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడటంపై బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పేదలకు జరుగుతున్న అన్యాయంపై నిలదీస్తే కాంగ్రెస్ కార్యకర్తలను ఉసి గొల్పుతున్నారన్నారు. పేద ప్రజలకు అన్యాయం జరిగితే ప్రభుత్వం అంతు చూస్తామని హెచ్చరించారు. మూసి నిర్వాసితుల పక్షాన భారాస నిరంతరం పోరాటం చేస్తుందని వెల్లడించారు. తాటాకు చప్పుళ్లకు భారాస భయపడదని అన్నారు. పేద ప్రజలకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం మెడలు వంచుతామన్నారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ సర్కార్ డ్రామాలు ఆడుతుందని మండిపడ్డారు. పేదలకు సాయం చేసేందుకు ప్రభుత్వాలు ఉంటాయని, కానీ రేవంత్ రెడ్డి పేదల పొట్టగొడుతున్నారన్నారు. కూడే కాదు గూడు కూడా లేకుండా చేసే కుట్రలు రేవంత్ రెడ్డి చేస్తున్నారని ఆరోపించారు. మూసీ సుందరీకరణ పేరుతో కోట్ల రూపాయలను ఢిల్లీకి కప్పం కట్టేందుకు ప్లాన్ చేస్తున్నారని స్పష్టం చేశారు. తెలంగాణ సొమ్మును ఢిల్లీకి ధారాదత్తం చేసేందుకు పేదలను రోడ్డు పాలు చేసేలా నియంత పోకడను అవలంభిస్తున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చే కుట్రలను మానుకోకపోతే అంతు చూస్తామని హెచ్చరించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు ఓటు వేయలేదన్న అక్కసుతో వారిపై బుల్డోజర్లను దించుతున్నారని ఆరోపించారు. హైదరాబాద్ ప్రజలు అంటే రేవంత్ రెడ్డికి కోపం ఎందుకని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులను కేటీఆర్ కాన్వాయ్ పై ఉసి గొల్పి దాడులు చేయిస్తున్నారని, అది మంచి పద్దతి కాదన్నారు. కేటీఆర్ ఎప్పుడూ పేదల పక్షమేనని స్పష్టం చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో పేద ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూశారన్నారు. భారాస పేద ప్రజలకు అండగా నిలుస్తుందని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.



# కూసుమంచి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా-ఆర్డర్..




**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 1 (అక్షరంన్యూస్)**

కూసుమంచి పోలీస్ స్టేషన్, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయాన్ని అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు సందర్శించారు. మంగళవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న అడిషనల్ డీసీపీ గారు స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. శాంతి భద్రతలు, నేరాల నియంత్రణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకొని తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. అప్పగించిన భాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ....పోలీసు వ్యవస్థపై మరింత నమ్మకాన్ని పెంచాలన్నారు. 5%ం% అమలులో భాగంగా పోలీస్ స్టేషన్లలో స్టేషనరీ విభాగం పరిశుభ్రంగా వుంచాలని అదేవిధంగా అవసరమైన రికార్డులు, వస్తువుల క్రమపద్ధతిలో పెట్టడం, పరిసరాలలో సురక్షితమైన ,ఆరోగ్యవంత మైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకొవాలన్నారు. స్టేషన్ స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు, రెగ్యులర్ రోల్ కాల్ విధిగా అమలు చేయాలని సూచించారు.పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం ద్వారా కలిగే ఉపయోగాలను స్థానికులు వివరించి స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు పెట్టుకొనే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.

## దిమాస్టర్ మైండ్స్ స్కూల్లో బతుకమ్మ సంబరాలు





**శేరిలింగంపల్లి అక్టోబర్ 1 అక్షరం ప్రతినిధి**

శేరిలింగంపల్లి డివిజన్ ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ రామయ్య కాలానీలో దిమాస్టర్ మైండ్ స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు.. ప్రిన్స్ పాల్ సుమలత మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో 2018లో దిమాస్టర్ మైండ్స్ స్టార్ట్అప్అయింది అప్పటి నుండి ఇప్పటివరకు తెలంగాణలో 400వందల బ్రాంచెస్ఉన్నాయి, అన్నిబ్రాంచీలలో బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నాము బతుకమ్మ పండుగను మహిళలు చిన్నపిల్లలు సంతోషంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ ఎంతో విశిష్టమైనదని తెలంగాణ ప్రజలు నవరాత్రుల్లో భాగంగా అమ్మవారిని తొమ్మిది రోజులు వివిధ రూపాలలో అలంకరణ చేసి పూజలు చేస్తారు. ఈకార్యక్రమంలో చైర్మన్ సంగాని రాజు డైరెక్టర్ డాక్టర్ నాగరాజు ఉపాధ్యాయులు స్టూడెంట్స్ వారి తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## బీసీ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ -01 అక్షరం న్యూస్**

రంగంపల్లిలో ఉన్న బీసీ బాలుర కళాశాల వసతి గృహాన్ని సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న వసతులు, భోజనం నాణ్యత మొదలగు వివరాలను కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ లో వార్డెన్ అందుబాటులో ఉంటున్నారా, ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నాయా, పారిశుధ్యం బాగా ఉందా, స్టడి అవర్స్ జరుగుతున్నాయా వంటి అంశాలను ఆరా తీసిన కలెక్టర్ వసతి గృహం పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

## ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడుగా సతీష్ ఏకగ్రీవం



**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 01(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని మడక గ్రామానికి చెందిన ఆంజనేయ ట్రాక్టర్ యూనియన్ సభ్యులు కలిసి సమావేశం నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా పేరవీణ సతీష్ ఉపాధ్యక్షులుగా గాదం శ్రీధర్ కోశాధికారిగా ఎలకపల్లి వెంకటయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సతీష్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాపై పెద్ద బాధ్యత అప్పజెప్పిన ప్రతి ఒక్కరికి దీనికి కృషి చేసిన ప్రతి సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలని అన్నారు ట్రాక్టర్ యూనియన్ నాయకుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి ప్రతి సమస్యను పరిష్కరిస్తానని సభ్యుల సహకారంతో యూనియన్ మరింత అభివృద్ధి చర్యలు తీసుకుందామని యూనియన్ సభ్యులకు ఎలాంటి సమస్య వచ్చిన సభ్యులమంతా ఏకతాటిపై వచ్చి సమస్యను పరిష్కరిస్తామని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ సభ్యులు నూతన పాలకవర్గాన్ని శాలువులతో ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు తోపాటు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే విజయరమణ రావు పరామర్శ



**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 1 అక్షరం న్యూస్**

రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని పెద్దపల్లి శాసన సభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు మంగళవారం రోజున హైదారాబాద్ లోని మంత్రి నివాసంలో కలిసి పరామర్శించారు. మంత్రి తండ్రి పురుషోత్తం రెడ్డి మృతికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన చిత్ర పటానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారితో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే గారు పూల మాల వేసి నివాళులు అర్పించారు.

## కాసులపల్లి ట్రినిటీ స్కూల్లో బతుకమ్మ వేడుకలు



**పెద్దపల్లి రూరల్ అక్టోబర్ 1 అక్షరం న్యూస్**

ట్రినిటీ ఉన్నత పాఠశాల, కాసుల పల్లిలో ఈరోజు సాయంత్రము బతు కమ్మ సంబరాలు ముందస్తుగా ఘనంగా జరిగాయి. ఇట్టి కార్యక్రమంలో బాలికలు, సాంప్రదాయ దుస్తులు ధరించి చప్పట్లు కొడుతూ బతుకమ్మ పాటలు పాడుతూ ఆడి పాడి కోలాటాలతో కోలాహాలంగా చిన్నారులు ఆడుతుండగా బాలురు టపాసులు పేల్చి ఆనందోత్సవంగా గడిపారు ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపల్ అడప బాపురెడ్డి, ఉపాధ్యాయులు ఎం గీతా, ఏం భూదేవి ,మౌనిక సౌందర్య సువార్త, అవినాష్, బి. మంగ డి. బాపు, టీ సమ్మయ్య, శ్రీనివాస్, విద్యార్థులు పోషకులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు కోనసాగింపు

### .... సీపీ ఎం శ్రీనివాస్ ...అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు

**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 1 అక్షరం న్యూస్**



సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, (ఐజి) ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. లిఈ నిషేధాజ్ఞలు 01-10-2024 నుండి 01-11-2024 వరకులి కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) %దీబీ% 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి గారు తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. లిఈ నిషేధాజ్ఞలు 01-10-2024 నుండి 01-11-2024 వరకులి కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

# గర్భం దాల్చినప్పటి నుంచి పిల్లల ఎదుగుదల వరకు ఎంసిహెచ్ ద్వారా సంపూర్ణ వైద్య సేవలు

### ..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లాలో గణనీయంగా మెరుగైన ప్రభుత్వ ఆసుపత్రుల పని తీరు

### ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల పై పత్రిక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ -01 అక్షరం న్యూస్**



మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లాలోని మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల పై పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ, సెప్టెంబర్ నెలలో మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం 203 ప్రసవాలు నిర్వహించామని, అంతే కాకుండా ఆర్థోపెడిక్ సంబంధించి 39 మేజర్ సర్జరీలు జరిగాయని అన్నారు. గత ఆరు నెలల కాలంలో సుమారు 130 ప్రసవాలు జరిగేవని, ఆగస్టు నెల 198 ప్రసవాలు జరగగా , సెప్టెంబర్ మాసంలో 203 ప్రసవాలు జరిగాయని, దీనికి కృషిచేసిన ఆసుపత్రి సూపరింటెండెంట్,ఆసుపత్రి వైద్యులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలోని గర్భిణీలను ట్రాక్ చేస్తూ వారికి ఆశా, ఏఎన్ఎం లను ఆటా చేసి 102 వాహనాలు సన్నద్ధం చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పెంచుతున్నామని అన్నారు. గర్భిణీ స్త్రీలకు అవసరమైన టిఫా స్కానింగ్, ఇతర పరీక్షలు చేస్తున్నామని అన్నారు. ఓపి అధికంగా వస్తున్న నేపథ్యంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. గైనికల్ సేవలే కాకుండా మిగిలిన విభాగాలను సైతం ప్రభుత్వ ఆసుపత్రిలో బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆర్థోపెడిక్ లో తీసుకున్న చర్యల కారణంగా సెప్టెంబర్ నెలలో 39 మేజర్ సర్జరీలు జరిగాయని అన్నారు. డెంటల్ సర్జరీలు జరుగుతున్నాయని చెప్పారుత్వరలో కంటి ఆపరేషన్స్ నిర్వహించ గలమని తెలిపారు. జిల్లా ఆస్పత్రిలో నూతనంగా 8 మంది వైద్యులు జాయిన్ కావడం జరిగిందని, ప్రతి విభాగంలో అవసరమైన మేర వైద్యులు అందుబాటులో ఉన్నారని అన్నారు.ప్రైవేటు ఆసుపత్రి లో జరిగిన డెలివరీ లకు కూడా ఫోటోథెరపి యూనిట్ ద్వారా చికిత్స చేస్తున్నామని ,ఇది మన పని తీరుకు నిదర్శనం అని అన్నారు.ప్రభుత్వ హాస్పిటల్ లో ఏమైనా ప్రాబ్లం ఉంటే సూపరింటెండెంట్ నీ సంప్రదించి సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు .ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చే ఆర్థిక స్థోమత ఉన్న పేషంట్స్ %జూఖఎఅస్త్ర% రూమ్స్ మరియు %ూా జ% రూమ్స్ తీసుకోవచ్చని తెలిపారు.జిల్లా హాస్పిటల్ లో డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ద్వారా పుట్టిన పిల్లల్లో ఏదైనా లోపాలు ఉంటే వాటి చికిత్స అందించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు ప్రైవేటు లో 3000 రూపాయల విలువ గల టిఫ్ఫా స్కాన్ సేవలు అందిస్తున్నామని చెప్పారు.పైన తెలిపిన సౌకర్యాలను అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ , ఆర్ ఎం ఓ డాక్టర్ రవీందర్,ఆసుపత్రి వైద్యులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రగతి పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 01 అక్షరం న్యూస్:**




రామగిరి మండలం కలవచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను పాఠశాల కరస్పాండెంట్ ఆబు కేశవరెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కేశవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దం బతుకమ్మ సంబరాలు అని అన్నారు. బతుకునిచ్చే అమ్మ బతుకమ్మ అని కొనియాడారు. తీరొక్క పూలతో బతుకమ్మలను మహిళలు అలంకరించి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. పాఠశాల ఆవరణంలో విద్యార్థిని విద్యార్థులు బతుకమ్మను పేర్చి కొలటలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పన కు సహకరించాలని

### జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డికి వినతి పత్రం



**శేరిలింగంపల్లి అక్టోబర్ 1 అక్షరం ప్రతినిధి**

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కొరకు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్,రాయదుర్గం, నల్లగండ్ల హుడా కాలనీ, నానక్ రామ్ గుడా లలో సీసీ రోడ్లు దెబ్బ తినడం వల్ల చిన్న పాటి వర్షానికి గుంతలలో నీరు నిలిచి స్థానిక ప్రజలు రాకపోకలకు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తక్షణమే నూతన రోడ్లు వేయించాలని అలాగే గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని జనాభా దృశ్య రోడ్డు వెడల్పు కూడా చేయవలసిన అవసరం ఉందని కోరడం జరిగింది. గచ్చిబౌలి డివిజన్ విస్తారమైన ప్రాంతం కాబట్టి, ఇక్కడ అన్ని రాష్ట్రాల ప్రజలు నివసిస్తారని, స్థానికుల మౌలిక వసతుల కోసం తగిన నిధులు మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది. దీనికి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించడం జరిగింది. అనంతరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలపై, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై, కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా చర్చించారు. పెండింగులో ఉన్న పనులను వెంటనే ప్రారంభించి త్వరిత గతిన పూర్తయ్యేలా చూడాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ ని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఈ దుర్గాప్రసాద్, డిఈ విసాలాక్షి, డీఈ ఆనంద్, ఏఈ రషీద్, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాంచందర్ యాదవ్, ఉపాధ్యక్షులు రాయుడు, సీనియర్ నాయకులు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి విశ్వభారతిలో ముందస్తు బతకమ్మ సంబరాలు





**జ్యోతి నగర్ అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

విశ్వభారతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో విశ్వ భారతి ఎన్ టి పి సి, నవోదయ హై స్కూల్ రామగుండం, సెయింట్ జోసెఫ్ హై స్కూల్ రామగుండం ప్రాంగణములలో ముందస్తు బతుకమ్మ సంబరాలు మంగళవారం అంగరంగ వైభవంగా విశ్వ భారతి విద్యా సంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ సతీమణి సంధ్య మేడం ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. సుమారు వెయ్యి మంది విద్యార్థిని, విద్యార్థులు తమ యొక్క బతుకమ్మలతో తెలంగాణ, సంస్కృతిని, సాంప్రదాయాలను బతుకమ్మ పాటల ద్వారా తెలియజేశారు చైర్మన్ చక్కగా బతుకమ్మలు తయారుచేసిన విద్యార్థులను, పేరెంట్స్ ని అభినందించి, బతుకమ్మలను చక్కగా పేర్చిన వారికి బహుమతులు అందజేశారు. చైర్మన్ యాదగిరి గౌడ్ మాట్లాడుతూ బతుకమ్మ గొప్పతనాన్ని, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ బంధారపు తిరుపతి గౌడ్ , ప్రిన్సిపల్ ప్రవీణ్ సార్ ఇన్చార్జులు పోగుల జగన్ సార్ , ఆడిచర్ల శ్రీనివాస్ , జమ్ముల మధుకర్ సార్ , నోయల్ జోసెఫ్ సార్ , మరియు అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు, , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎంఆర్ అక్రమాలపై విచారణకు ఆదేశం...

ప్రజాధనం దుర్వినియోగం చేస్తే ఎవరినీ వదిలిపెట్టం..

రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 1 (అక్షరంన్యూస్)**

హైదరాబాద్: ఖమ్మం జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) అక్రమాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలద్వారా రైతులనుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లింగ్ కోసం రైస్ మిల్లర్లకు అప్పగిస్తే ఆ బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించకుండా ఎగవేసిన వారిపై కటిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు. ఏ ఏ సంవత్సరం నుంచి ఎంత మంది రైస్ మిల్లర్ల నుంచి ఎంత సిఎంఆర్ రావాల్సి ఉందని కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ మొత్తం అక్రమాలపై మిల్లర్లు, అధికారుల పాత్రపై విచారణ జరిపి బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు సూచించారు.

## స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలపై వ్యాసరచన పోటీలు



**జ్యోతి నగర్ అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్వచ్చతా హీ సేవా -2024లో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ప్లాస్టిక్ నిషేధం, తడి చెత్త పొడి చెత్తక్ వేరు చేసి రీ సైకిలింగ్ చేయడం, హొమ్ కంపోస్టింగ్ అంశాలపై వివిధ పాటశాలల్లో ఉపాధ్యాయుల సహకారంతో ఈ పోటీలు నిర్వహించారు. నగర పాలక సంస్థ సెక్రెటరీ రాజు,ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్, సానిటరీ ఇన్స్పెక్టర్లు , సూపర్ వైజర్లు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## జాతిపిత మహాత్మా గాంధీ జీవితం మనందరికీ స్ఫూర్తి...

## మాజీ ఎంపీ నామ

**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 1 ( అక్షరంన్యూస్)**



జాతిపిత మహాత్మా గాంధీ జీవితం మనందరికీ స్ఫూర్తి అని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గాంధీ సత్యం, అహింస, సామరస్య విధానాలు మాత్రమే కాకుండా, స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలందరికీ మార్గదర్శకంగా నిలిచారన్నారు. స్వరాజ్యం కోసం గాంధీజీ చేసిన పోరాటం నేటి సమాజంలోనూ స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. గాంధీ మహాత్ముడు తన సిద్ధాంతాలతో బ్రిటిష్ పాలనకు చరమగీతం పాడారని పేర్కొన్నారు. దేశ ప్రజలను శాంతి, అహింస, సత్యాగ్రహం వైపు నడిపించి, మన దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధింపజేశారని గుర్తుచేశారు. ప్రపంచ మానవాళికి అవసరమైన సిద్ధాంతాలను గాంధీజీ బోధించడమే కాకుండా, ఆ బోధనలను స్వయంగా ఆచరించి చూపారన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర సాధనకు కేసీఆర్ పోరాటం చేశారన్నారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా, తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ గ్రామ స్వరాజ్యం సాధన కోసం నిరంతర కృషి చేసారని, పల్లెల అభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని గాంధీజీ కలలను కేసీఆర్ నిజం చేస్తూ, పల్లె ప్రగతి వంటి పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు. ఈ పథకాల ద్వారా గ్రామీణ సమాజంలో స్వావలంబనను ప్రోత్సహిస్తూ, పల్లెల అభివృద్ధి ద్వారా గాంధీ ఆశయాలను సాకారం చేస్తూ, నాడు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో ఆదర్శంగా నిలిపారని తెలిపారు. మహాత్మా గాంధీ వారసత్వాన్ని గౌరవించడం మనందరి బాధ్యత అని, ఆయన చూపిన మార్గం, సమాజంలో ఆర్థిక, సామాజిక సమానత్వం కోసం నడిపిన ఉద్యమం ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ గాంధీ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను పాటిస్తూ, అహింస, శాంతి, సత్యం మార్గంలో మన ముందుకు సాగుదామని నామ పిలుపునిచ్చారు.

# ఎస్ ఏ ఆర్ రైస్ మిల్లుతోసహా

## ఐదు మిల్లుల యాజమాన్యాలు ఆస్తులు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి...

రెండు వందల కోట్ల రూపాయలు
కుంభకోణం కు సహకరించిన...
జిల్లా అధికారులను సర్వీస్ నుంచి
బర్తరఫ్ చేసి క్రిమినల్ చర్యలు తీసుకోవాలి..
తాజా, మాజీ మంత్రులు అనుచరులే
కుంభకోణం లో పెద్ద తలకాయలు...
తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**ఖమ్మం/ వైరా అక్టోబర్ 1 (అక్షరంన్యూస్)**

వైరా:- ఖమ్మం జిల్లాలో రెండు వందల కోట్ల రూపాయలు సిఎంఆర్ ధాన్యం కుంభకోణం లో పెద్ద తలకాయలు తాజా మంత్రులు, మాజీ మంత్రుల అనుచరులే అని ఎస్ ఏ ఆర్ రైస్ మిల్లు తోపాటు మిగితా నాలుగు రైస్ మిల్లు యజమానులు కుటుంబ సభ్యులు ఆస్తులు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం వైరా మండలం సిరిపురం గ్రామం లో సిపిఎం గ్రామ మహాసభలు సందర్భంగా జరిగిన సభలో రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రాజకీయం వ్యాపారం విడదీయరాని బంధం ఏర్పడి భారీ కుంభకోణాలకు తెరలేపారు అని అన్నారు. ప్రభుత్వం రైతులు దగ్గర వరి ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు బియ్యం ఆడించుటకు అప్పగించారు అని ఇప్పుడు ధ్యానం లేదు, బియ్యం లేవు రెండు వందల కోట్ల రూపాయలు బియ్యం సరఫరా చేయకుండా జిల్లా అధికారులు మిల్లుల యాజమాన్యాలు తో కుమ్మక్కు అయ్యారని సమగ్ర విచారణ జరిపి రెండు వందల కోట్ల రూపాయలు కుంభకోణం కు కారకులు నుంచి డబ్బులు రికవరీ చేయడం తోపాటు శాశ్వతంగా మిల్లుల సీజ్ చేయాలని రాంబాబు అన్నారు, అధికారంలో ఉన్న మంత్రులు బంధువులు స్నేహితులు గా జిల్లాలో చలామణి అయ్యేవారు ఈ కుంభకోణానికి ప్రధాన పాత్ర సూత్రధారులు అని అన్నారు. రెండు వందల కోట్ల రూపాయలు కుంభకోణం లో ఎస్ ఏ ఆర్ రైస్ మిల్లు 82 కోట్ల రూపాయలు భాగస్వామ్యం అని జిల్లా మంత్రులు పేరు చేప్పుకొని ప్రభుత్వ భూములు ఆక్రమణ, రైతులు సాగు భూములు రహదారులు కబ్జా,మట్టి, ఇసుక మాఫియా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాంబాబు కోరారు. ఈ కార్యక్రమంలో వైరా మండల సిపిఎం కార్యదర్శి తోట నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, నల్లమల కోటేశ్వరరావు, చింత నిప్పు చంద్రరావు, ద్రోణాదుల నాగేశ్వరరావు, లక్ష్మయ్య, మధు ,, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఏడూళ్ల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్....



**భద్రాద్రికొత్తగూడెం,పినపాక, అక్టోబర్ 01(అక్షరంన్యూస్): :**

పినపాక మండలం గోపాలరావుపేట గ్రామంలో దసరా పండుగ సందర్భంగా నిర్వహించు దసరా మెగా క్రికెట్ క్రీడాలను మంగళవారం ప్రారంభించారు. ఈ క్రీడలకు ముఖ్యఅతిథిగా ఏడూళ్ల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ పాల్గొన్నారు. క్రీడాకారుల అందరికీ శుభాకాంక్షలు తెలిపి రిబ్బన్ కటింగ్ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా ఇలాంటి క్రీడలను నిర్వహించడం చాలా మంచి ఆలోచన అన్నారు. ఎన్నో రకాల ఆటలు ఉన్నప్పటికీ క్రికెట్ క్రీడకు ఉన్న క్రేజ్ అందరికీ తెలిసిందే అని అన్నారు. దసరా సెలవులు సందర్భంగా విద్యార్థులు క్రికెట్ ఆట ప్రాక్టీసు చేసుకోవడానికి ఈ టోర్నమెంట్ ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా క్రీడాకారులు, అభిమానులు వచ్చి మరి హాజరవుతున్నారు అని ఆయన అన్నారు. గోపాలరావుపేట క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ క్రికెట్ టోర్నమెంట్ కు మొదటి రోజు ఏడూళ్ళ బయ్యారం పోలీస్ టీమ్ మరియు పినపాక ప్రెస్ క్లబ్ టీమ్ జట్ల మధ్య తొలి మ్యాచ్ ను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు తరలి రావడంతో ప్రాంగణం లో సందడి వాతావరణం నెలకొంది. క్రీడాకారులకు , క్రీడాభిమానులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గోపా్రలావుపేట క్రికెట్ యూత్ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో కోలేటి భవాని శంకర్, బుస్సి శ్రీనివాసరావు,సూర నరసింహారావు, అచ్చ నవీన్, పినపాక పాత్రికేయులు తోట గంగాధర్, బిల్లా నాగేంద్రబాబు,బూర శంకర్, అండెం యాకన్న, కట్ట శ్రీనివాస్ రావు, ప్రజా గాయకులు సిద్దెల హుస్సేన్, టోర్నీ నిర్వాహకులు జలగం అశోక్,కొంపెల్లి సంతోష్, గాడుదుల దిలీప్ కుమార్, కొంపెల్లి మల్లేష్, కొంపెల్లి నాగేశ్వరరావు, రేస్ కోటేశ్వరరావు గ్రామస్తులు ఊడుగుల ఐలయ్య,కొంపెల్లి నాగేశ్వరరావు, బండారి గిరి ప్రసాద్, అనిపెద్ది జంపయ్య బ్రదర్స్,డీజే టిల్లు,తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ దళసభ్యుడు

మావోయిస్ట్ పార్టీకి వ్యతిరేకంగా పోరాడి హక్కులను కాపాడుకోవాలి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.01/ అక్షరం న్యూస్**



మావోయిస్ట్ పార్టీకి వ్యతిరేకంగా పోరాడి తమ హక్కులను కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపునిచ్చారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం, అడవిరామారం గ్రామానికి చెందిన నిషేధిత మావోయిస్ట్ పార్టీలో పనిచేస్తున్న ఏటూరునాగారం ,మహదేవ్ పూర్ ఏరియా కమిటీ దళసభ్యుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోవడం జరిగింది. తనకు సోదరుడయిన పునేం ఇడుమయ్య అనే వ్యక్తితో కలిసి దామోదర్ సమక్షంలో నిషేదిత మావోయిస్ట్ పార్టీలో సభ్యుడిగా చేరి ,మావోయిస్ట్ పార్టీ భద్రతా బలగాలపై చేసిన వివిధ దాడులో పాల్గొన్నాడు. నిషేధిత సీపిఐ మావోయిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడైన కంకణాల రాజిరెడ్డి వెంకన్నకు గార్డ్ గా కూడా ఇతను పనిచేసినాడని, నిషేధిత మావోయిస్ట్ పార్టీకి చెందిన నాయకులు మరియు దళసభ్యులు ఆదివాసీ ప్రజిలను బెదిరిస్తూ యువతీ యువకులను, మైనర్ బాలబాలికలను మిలీషియాలో మరియు దళాలో బలవంతంగా చేర్చుకుంటూ ఆదివాసి గ్రామాల అభివృద్ధికి అడ్డుపడుతున్నారని, ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ నిషేధిత మావోయిస్ట్ పార్టీకి ఎవరూ సహకరించవద్దని, మావోయిస్ట్ పార్టీకి వ్యతిరేకంగా పోరాడి తమ హక్కులను కాపాడుకోవాలని, తమ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే దళ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా కాని స్వయంగా గానీ తమ దగ్గరలోని పోలీస్ స్టేషనో లేదా జిల్లా ఉన్నతాధికారుల వద్ద గానీ సంప్రదించగలరని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. లొంగిపోయే దళసభ్యులకు జీవనోపాధి, పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిలా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందని, ఇప్పటికే అనేకమంది నిషేధిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ నాయకులు, సభ్యులు తమ పార్టీ ప్రజలలో ఆదరణ కోల్పోయిందని గ్రహించి ఈ సిద్ధంతాలు విజయం సాదించలేమని తెలుసుకొని, ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని అనేకమంది పోలీసు వారి సమక్షంలో లొంగిపోవడం జరుగుచున్నదని పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వయో వృద్దుల ప్రత్యేక వసతుల కొరకు దృష్టి

వివిధ రంగాలలో పనిచేసిన వారు తమ అనుభవాలను, సూచనలు సలహాలను అందించాలి

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్: జితేష్ వి పాటిల్




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.01/ అక్షరం న్యూస్**

ప్రభుత్వ ఆసుపత్రిలో వయో వృద్దులకు ప్రత్యేక వసతుల కొరకు ప్రత్యేక దృష్టి పెడతానని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు 2024 అక్టోబర్ 01న ఐడిఓసి సమావేశ హాల్ నందు మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్దుల సంక్షేమ శాఖ మరియు జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోషియోషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మరియు సీనియర్ సిటిజన్ అసోషియోషన్ సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి ,కేక్ కోసి వేడుకలను ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్టాడుతూ వయోవృద్ధుల సమస్యలపై నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం జిల్లాలోని అధికార యంత్రాంగం పనిచేస్తుందని, సీనియర్ సిటిజన్స్ అసోషియోషన్ కమ్యూనిటీ భవనానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని, రాయితీలు, సంక్షేమ, పథకాల అమలుకై ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెలుతామని, అటలు, యోగా, ఆహ్లాదకరమైన వాతావరణం కొరకు క్యాలండర్ ప్రకారం కార్యకలాపాలు కాలానుగునంగా తయారు చేసుకొవాలని, సీనియర్ సిటిజన్స్ సంవత్సరానికి ఒక్క సారి కాకుండా నిరంతరాయంగా సమస్యల పరిష్కారానికి పనిచేయాలని, వివిధ రంగాలలో రిటైర్డ్ అయిన వారు సోషల్ సర్వీస్ చేస్తూ గ్రామ పరిధిలో,వీదిలో ఉండే సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని, సూచనలు, సలహాలు ఇవ్వాలని, విద్యార్థులకు విద్యా బుద్దులు నేర్పడం ద్వారా మంచి సమాజం సృష్టించవచ్చని, ఈ ప్రణాళిక ద్వారా ఎంతో మంది ప్రయోజకులు అవుతారని తను కూడా ఆ పాఠాల ద్వారానే ఈ స్థాయికి వచ్చానని, ఈ ప్రణాళిక అమలు ద్వారా రాబోయె తరాలకు ప్రయోనజకరంగా ఉంటుందని, కుటుంబ వ్యవస్థలో ఉన్న సమస్యల దృష్టి నుండి సమాజం వైపు మరలాలని తద్వారా గౌరవం, హొదా వస్తాయని, కుటుంబ వ్యవస్థలో స్వేచ్చ ద్వారా అనేక సమస్యలను దూరం చేయ వచ్చుని, బిపి, షుగర్ వివిధ సమస్యలతో బాధఎడే వృద్దులు ప్రతిరోజు నడక్కవ్యాయామం,యోగ, ఆయూష్ మందులు వాడటం ద్వారా మంచి ఎలితాలు పొందవచ్చుని, వివిధ రంగాలలో పనిచేసే వారు తమ అనుభవాలను, సూచనలు, సలహాలు ఇవ్వడం ద్వారా జిల్లా యంత్రాంగము అట్టి విషయాల పై దృష్టి సారించి క్యాలండర్ తయారు చేసి పని చేస్తామని తెలిపారు. నేషనల్ మారథన్ రన్నర్ యార్లగడ్డ వెంకటేశ్వర్లు, రచయిత శాగంటి కృష్ణమూర్తి ,ఔషధ మొక్కలను పెంచడం వాటి ఉపయోగాలు, రావి వెంకటయ్య, వృద్ధాశ్రమ నిర్వాహకులకు మరియు సీనియర్ సిటిజన్ అసోషియోషన్ సభ్యులకు సన్మానించడం జరిగింది. ఈ వేడుకలలో సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, విజయ కుమారి, జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోషియోషన్ సభ్యులు కె.నాగేశ్వరరావు, సిహెచ్ కృష్ణయ్య, పియస్.యన్ రెడ్డి, కె.సందీప్, జి.భూషన్‌రావు, భాస్కర్‌రావు, ఎస్టీ యూఎఫ్స్ జయరామ్, శివప్రసాద్, నాగేశ్వరరావు, రాములు, సిబ్బంది పివరప్రసాద్, ఎ.నరేష్ పాల్గొన్నారు.

# 2024 భారత జీడీపీ వృద్ధి అంచనాలను పెంచిన మూడీస్




దిల్లీ: భారత ఆర్థిక వృద్ధి అంచనాలను ప్రముఖ అంతర్జాతీయ రేటింగ్స్ సంస్థ మూడీస్ పెంచింది. గతంలో 6.1 శాతంగా ఉన్న అంచనాను తాజాగా 6.8 శాతానికి సవరించింది. 2023లో ఆర్థిక గణాంకాలు ఊహించిన దానికన్నా బలంగా ఉండడమే దీనికి కారణమని పేర్కొంది. అలాగే అంతర్జాతీయంగా ఉన్న సవాళ్ల ప్రభావమూ క్రమంగా క్షీణిస్తున్నట్లు వెల్లడించింది. భారత వాస్తవిక జీడీపీలో వార్షిక ప్రాతిపదికన 2023 కేలండర్ ఏడాది చివరి మూడు నెలల్లో 8.4 శాతం వృద్ధి నమోదైంది. ఫలితంగా గత ఏడాది మొత్తం వృద్ధిరేటు 7.7 శాతానికి చేరింది. ప్రభుత్వ మూలధన వ్యయం, తయారీ కార్యకలాపాలు పుంజుకోవటం 2023 ఆర్థిక వృద్ధికి దన్నుగా నిలిచినట్లు మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీస్ తెలిపింది. జీ20 దేశాల్లో అత్యంత వేగవంతమైన వృద్ధి నమోదు చేస్తున్న దేశంగా భారత్ కొనసాగుతోందని చెప్పింది. 2025లో జీడీపీ వృద్ధి అంచనాలను 6.4 శాతంగా పేర్కొంది.

సెప్టెంబరు, డిసెంబర్ త్రైమాసికంలో నమోదైన బలమైన ఆర్థిక వృద్ధి జోరు మార్చితో ముగియనున్న మూడు నెలల వ్యవధిలోనూ కొనసాగుతోందని మూడీస్ తెలిపింది. బలమైన జీఎస్టీ వసూళ్లు, వాహన విక్రయాలు పుంజుకోవటం, రుణ మంజూరులో రెండంకెల వృద్ధి వంటి అంశాలు పట్టణ ప్రాంతాల్లో డిమాండ్ పటిష్ఠంగా ఉన్నట్లు సూచిస్తున్నాయని తెలిపింది. తయారీ, సేవల కార్యకలాపాల విస్తరణ సరఫరా దిశగా ఉన్న సానుకూలతలను తెలియజేస్తున్నాయని పేర్కొంది. సార్వత్రిక ఎన్నికల తర్వాత కూడా ఇవే విధానాలు కొనసాగుతాయని విశ్వాసం వ్యక్తం చేసింది. మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి ఇలాగే కొనసాగిస్తారని పేర్కొంది. భారత్ సహా వివిధ దేశాల్లో ఈ ఏడాది ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భౌగోళిక రాజకీయాలు రాబోయే కొన్నేళ్ల పాటు అంతర్జాతీయ వాణిజ్యం, మూలధన ప్రవాహం, వలసల వంటి అంశాలను ప్రభావితం చేస్తాయని మూడీస్ తెలిపింది. పలు దేశాల అంతర్గత పరిశ్రమ, వ్యాపార పాలసీలు విదేశాంగ విధానాలతో ముడిపడి ఉన్నాయని గుర్తుచేసింది.

## అనంత్-రాధిక హస్తాక్షర్.. ఆకట్టుకున్న నీతా నాట్యం

ముంబయి: అనంత్ అంబానీ-రాధికా మర్చంట్ ప్రీవెడ్డింగ్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం సాయంత్రం 'హస్తాక్షర్'(సంతకం) తో వాటికి ముగింపు పలికారు. ఈ సందర్భంగా కాబోయే వధూవరులు సంప్రదాయ దుస్తుల్లో తళుక్కుమన్నారు. హస్తాక్షర్ వేడుకలో భాగంగా సోదరి ఈశా అంబానీ, వదిన శ్లోకామెహతా.. అనంత్‌ను వేదికవద్దకు తీసుకువచ్చారు. ఆ తర్వాత అంబానీ కుటుంబమంతా రాధిక రాక కోసం ఎదురుచూసింది. 'కభీకుషీ కభీఘమ్'లోని పాట పాడుతూ ఆమె ఎంట్రీ ఇచ్చారు. ఆ సమయంలో ముకేశ్, నీతా అమితానందంతో కనిపించారు. తర్వాత అనంత్-రాధిక ఒక పండితుడి సమక్షంలో సంతకాలు చేశారు. ఇదిలా ఉంటే.. చివరి రోజు నీతా అంబానీ 'విశ్వంభరి స్తుతి' పేరిట చేసిన నృత్య ప్రదర్శన అతిథులను అలరించింది. కాబోయే భార్యాభర్తలకు అమ్మవారి ఆశీస్సులను కోరుతూ ఆ నాట్యం చేశారు. మనవరాళ్లు ఆదియా శక్తి, వేదకు అంకితం చేశారు. కాగా.. గుజరాత్‌లోని జామ్ నగర్‌లో మూడురోజుల పాటు జరిగిన ప్రీవెడ్డింగ్ వేడుకల్లో వెయ్యిమంది దేశీయ, అంతర్జాతీయ స్థాయి ప్రముఖులు పాల్గొన్నారు. హాలీవుడ్ పాప్ గాయని రిహన్నా..తదితరులు ప్రదర్శనలు ఇచ్చారు.



# బిజినెస్

## మోదీపై జెమిని సమాధానం.. సారీ చెప్పిన గూగుల్




ప్రధాని నరేంద్రమోదీ గురించి గూగుల్‌కు చెందిన ఏఐ ప్లాట్‌ఫామ్ జెమినిఇచ్చిన సమాధానం వివాదానికి దారి తీసింది. దీనిపై తాజాగా గూగుల్ క్షమాపణ చెప్పింది. అంతేకాకుండా తమ ప్లాట్‌ఫామ్‌ను 'నమ్మదగినది కాదు' అని పేర్కొంది. ఐటీ, ఎలక్ట్రానిక్స్ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ఓ ఆంగ్ల పత్రికకు తెలియజేశారు. గూగుల్ ప్రారంభించిన జెమిని పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందంటూ ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా ప్రధాని మోదీ, ట్రంప్, జెలెన్ స్కీ విషయంలో ఒకే తరహా ప్రశ్నకు.. వేర్వేరుగా సమాధానం ఇచ్చింది. మోదీ విషయంలో ఒక రకంగా సమాధానం ఇచ్చిన జెమిని.. మిగిలిన ఇద్దరి విషయంలో సమాధానం దాటవేసింది. దీంతో ఈ వ్యవహారం సోషల్‌మీడియాలో వైరల్ అవ్వడంతో కేంద్రం తీవ్రంగా స్పందించింది. గూగుల్‌కు నోటీసులిచ్చింది. దీనిపై గూగుల్ తన స్పందనగా క్షమాపణలు చెప్తూ.. తమ ప్లాట్‌ఫామ్‌ను నమ్మదగినది కాదని పేర్కొందని రాజీవ్ చంద్రశేఖర్ చెప్పారు. మరోవైపు దేశంలో పరీక్షల దశలో, శిక్షణలో ఉన్న ఏఐ ఉత్పత్తులను లాంఛ్ చేయాలంటే సంబంధిత ఏఐ ప్లాట్‌ఫామ్స్ ముందస్తు అనుమతి తీసుకోవాలంటూ కేంద్రం అడ్వైజరీ జారీచేసింది. దీనిపై గందరగోళం నెలకొంది. దీనిపై రాజీవ్ చంద్రశేఖర్ స్పష్టతనిచ్చారు. ఈ విషయంలో స్టార్టప్‌లకు మినహాయింపు ఇచ్చారు. కేవలం బిగ్ టెక్ కంపెనీలకే ఈ నిబంధన వర్తిస్తుందన్నారు. పైగా పరీక్షల దశలో ఉన్న వాటికేనని పేర్కొంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం



## బీర్బల్ సమయస్ఫూర్తి!

ఒక రోజు అక్బర్ చక్రవర్తి తన ఏకాంత మందిరంలో సేద తీరుతున్నాడు. ఎందుకో పాదుషాకు ఒకింత అసహనంగా చిరాగ్గా అనిపించింది. తనకు కాస్త సాంత్వన కావాలనిపించింది. చక్రవర్తికి వెంటనే బీర్బల్ గుర్తుకు వచ్చాడు. అక్బర్‌కు అలసటగా అనిపించిన అనేక సందర్భాల్లో బీర్బల్ తన హాస్యచతురత, సమయస్ఫూర్తి, తెలివితేటలతో అలరించేవాడు. అందుకే ఇప్పుడు కూడా బీర్బల్‌ను పిలిపించాల్సిందిగా భటులను ఆజ్ఞాపించాడు. చక్రవర్తి ఆదేశం మేరకు వెంటనే బీర్బల్ హాజరయ్యాడు. అనేక విషయాల గురించి అతనితో చర్చించిన తర్వాత అక్బర్ మదిలో ఓ ఆలోచన మెదిలింది. పనిలో పనిగా బీర్బల్ తెలివితేటలకు ఎప్పటిలాగే మరోసారి పరీక్ష పెట్టాలను కున్నాడు. ఆ ఆలోచన వచ్చిన మరుక్షణం 'బీర్బల్.. నీకు వెయ్యి వరహాలు ఇస్తాను... చక్రవర్తినైన నన్ను వెంటనే ఈ గది నుంచి బయటకు పంపగలవా?' అని ప్రశ్నించాడు. 'జహాపనా.. అపచారం.. అపచారం.. మీరు మా చక్రవర్తులు. మిమ్మల్ని గది నుంచి బయటకు పంపలేను.. కానీ ఒకసారి మీరు బయటకు వెళితే మాత్రం కొన్ని క్షణాల్లోనే తిరిగి మిమ్మల్ని లోపలకు తీసుకురాగలను' అన్నాడు. ఆ సమాధానం అక్బర్‌కు చాలా విచిత్రంగా అనిపించింది. బీర్బల్ ఓడిపోయాడు. గెలుపు తనదే అనుకున్నాడు. 'సరే నేను బయటకు వెళ్తాను. ఎలా లోపలకు తీసుకురాగలవో చూస్తాను' అంటూ గదిలోంచి బయటకు వెళ్లాడు. అలా బయటకు వెళ్లిన అక్బర్‌ను ఎంతసేపటికీ లోపలకు పిలవలేదు బీర్బల్. ముందు తాను అడిగినట్లుగానే బీర్బల్ తనను తెలివిగా బయటకు పంపించాడనే విషయం అప్పటికికానీ అక్బర్‌కు అర్థం కాలేదు. బీర్బల్ తెలివితేటలను అభినందిస్తూ.. వెయ్యివరహాలతో పాటు మరెన్నో కానుకలిచ్చి సత్కరించాడు అక్బర్.

## చింతపండు ఐస్‌క్రీం తిన్నారా!








తియ్యని చాక్లెట్- కాస్త పుల్లగానూ వస్తే... చల్లని ఐస్‌క్రీంలో తీపీపులుపూ కలగలిసిపోతే... కమ్మటి జెల్లీ- పుల్లటి రుచిలోనూ ఉంటే... అబ్బ తినకముందే నోట్లో నీళ్లూరిపోవూ...ఇదిగో, అందుకే వచ్చాయి రకరకాల చింతపండు చాక్లెట్లూ ఐస్‌క్రీమ్స్‌లాంటివెన్నో!చింటూ తాతయ్య దగ్గరికి పరుగున వచ్చి ఒక చాక్లెట్ చేతిలో పెట్టాడు. 'నాకెందుకు చాక్లెట్'... అంటూనే దానిమీదున్న పేరు చూసిన తాతయ్య- 'అరెరె చింతపండు చాక్లెట్టా' అంటూ చటుక్కున నోట్లో పెట్టుకున్నాడు. 'భలేగా ఉందే. నా చిన్నప్పుడు చింతపండులో కొంచెం ఉప్పూ, కొంచెం కారమూ కలిపి, పుల్లకు గుచ్చి చప్పరించేవాళ్లం. ఇప్పుడదే రుచితో చాక్లెట్లూ వచ్చాయే' అంటూ ఒకింత ఆశ్చర్యపోయాడు. కానీ అసలు విషయం ఏమిటంటే... ఒక్క చాక్లెట్లేంటీ, రకరకాల స్నాక్సుల్లోనూ చింతపండు కలిసిపోయి సరికొత్త రుచుల్ని అందిస్తోంది.

నిజానికి ఇతర పండ్ల మాదిరే చింతపండుతో కూడా మనకు చాలా లాభాలే ఉన్నాయి. పీచు, పొటాషియం, మెగ్నీషియం, విటమిన్-బి, విటమిన్-సిలతో ఉండే చింతపండు- జీర్ణక్రియను మెరుగుపరచడం లోనూ, రోగనిరోధక శక్తిని పెంచడంలోనూ ఎంతో మేలు చేస్తుందట. అందుకే మన ఆహారంలో భాగంగా ఉంటుందిది. ఇటు ఉపయోగంతో పాటు అటు కమ్మనీ పుల్లనీ రుచులతో ఉండే చింతపండును ఇంకాస్త సరికొత్త రుచుల్లో చూపితే ఎలా ఉంటుంది అనుకున్నారో లేదంటే పాతతరం అనుభవించిన చిన్న చిన్న సంతోషాల్ని కొత్తతరానికీ పరిచయం చేయాలను కున్నారో... కారణం ఏదైనాగానీ ఎన్నో వెరైటీల్లోనూ చింతపండు రుచిని తీసుకొచ్చారు. ఇదివరకూ చక్కెర, చింతపండుగుజ్జుతో ఉండే ఇమ్లీ పాప్‌లాంటిదే దొరికితే- ఇప్పుడు తీపీపులుపూ రుచులతో చాక్లెట్లూ, జెల్లీలూ, క్యాండీలూ, కుకీలూ, ఐస్‌క్రీమ్సూ వస్తున్నాయి. ఎన్ని రకాలో...తియ్యగా ఉండే థాయిలాండ్ చింతకాయల్నీ కాస్త పుల్లగా ఉండే మామూలు చింతకాయల్నీ ఉపయోగిస్తూనే వీటన్నింటినీ తయారుచేస్తున్నారట. కొబ్బరిపాలూ, చింతపండును కలిపి 'టామరిండ్ కోకోనట్ మిల్క్ చాక్లెట్'... బెల్లం, ఖర్జూరాలూ, చింత పండు గుజ్జుతో... టామరిండ్ ఫ్రూట్ కట్లీ, జెల్లీలూ, ఫ్రూట్ రోల్స్ చేస్తున్నారు. ఇంకా అరటికాయ, చింతపండుగుజ్జు, కారం, ఉప్పు కలిపి టామరిండ్ బైట్స్, అరటికాయ టామరిండ్ చిప్స్ లాంటివాటినీ మార్కెట్లోకి తెచ్చారు. ఇవే కాదు... చల్లచల్లని ఐస్‌క్రీం- పుల్లని రుచినీ ఇచ్చేలా ఇమ్లీ లిక్జ్, ఐస్క్యాండీస్, ఇమ్లీ ఐస్‌క్రీమ్సూ వచ్చాయి. వీటితో పాటు టామరిండ్ తేనె, సాసుల్లాంటివీ ఉన్నాయండోయ్. ఎప్పుడూ ఒకేరకమైన రుచులతో బోర్ కొట్టేస్తుంటే... కట్టామీఠా రుచుల్లో దొరుకుతున్న ఈ చింతపండు పదార్థాల్నీ ఓసారి తిని చూడండి. పిల్లలకేమో కొత్తరుచుల్ని అందిస్తే... పెద్దవాళ్లకేమో చిన్ననాటి తీపి అనుభూతుల్ని గుర్తుకు తెస్తాయి మరి!

## స్నానాల లక్ష్మిపురం గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా ఉంచనున్న ఉప ముఖ్యమంత్రి

**- గ్రామ ప్రజ-గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మల్లు కుటుంబం...**
**- మాజీ ఉపసర్పంచ్ మల్లు రామకృష్ణ**



**ఖమ్మం/వైరా అక్టోబర్ 1 (అక్షరంన్యూస్):** డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సారథ్యంలో వైరా మండలం స్నానాల లక్ష్మీ పురం గ్రామం అభివృద్ధిలో అగ్రమకామిగా ఉండబోతుందని లక్ష్మి పురం మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ యువ నాయకుడు మల్లు రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా మల్లు రామకృష్ణ మంగళవారం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్థానాల లక్ష్మి పురం గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా ఉంచనున్నారని ఇప్పటికీ కోట్ల రూపాయల నిధులను గ్రామనికి మంజూరు చేయడం జరిగిందని ఆ నిధులతో గ్రామంలో వైరా నది కరకట్ట నిర్మాణం, సిరిపురం లక్ష్మీపురం గ్రామాల మధ్య బ్రిడ్జి మరియు చెక్ డాం నిర్మాణం, స్థానాల లక్ష్యం పురం నుండి గండగలపాడుసాయిబాబా గుడి వరకు డబల్ రోడ్డు నిర్మాణం ఎంతో ప్రఖ్యాతి గాంచిన పుణ్యక్షేత్రమైన రామలింగేశ్వర స్వామి అభివృద్ధికి స్నానాల ఘాట్స్, మరియు మండపం అభివృద్ధికి ఆడిటోరియం ఏర్పాటుతోపాటు పెద్ద ఎత్తున భక్తుల సౌకర్యం వసతులు ఏర్పాటుకు నిధులు కేటాయింపడం జరిగిందని. అదేవిధంగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మల్లు భట్టి విక్రమార్క సహకారంతో లక్ష్మి పురం గ్రామానికి కూడా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయనున్నారని మరి కొన్ని అభివృద్ధి పనుల కోసం రానున్న రోజులలో భట్టి విక్రమార్క సారథ్యంలో స్థానాల లక్ష్యం పురం గ్రామం అభివృద్ధికి కేరాఫ్ గా మారనుందని భట్టి విక్రమార్క అభివృద్ధి ప్రదాతగా ఈ గ్రామ ప్రజలు స్థిరస్థాయిగా మల్లు కుటుంబాన్ని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారని అలాంటి కుటుంబం స్థానాల లక్ష్యం పురానికి ఉండటం మా అందరి అదృష్టమని ఉపసర్పంచ్ మల్లు రామకృష్ణ అన్నారు అన్నారు.

## పారిశుధ్య సిబ్బందికి వైద్య పరీక్షలు...




**ఖమ్మం/ వైరా అక్టోబర్ 1 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీలో స్వచ్ఛత హి సేవా ప్రోగ్రాం లో భాగంగా వైరా మున్సిపాలిటీ పారిశుధ్య సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. పారిశుధ్య సిబ్బంది అందరూ వైద్య పరీక్షలు చేయించుకొని, ఆరోగ్యం గా ఉండాలని, అనారోగ్య సమస్యలు ఉన్న సిబ్బంది వైద్యుల సలహా మేరకు తగిన జాగ్రత్తలు పాటించాలని ఛైర్మన్ సూతకాని జైపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ ముళ్లపాటి సీతరాములు, కమీషనర్ వేణు, డాక్టర్ రిషిత, హెచ్ ఓ. జాన్సన్, ఎం పిహెచ్ ఎస్ అనంత రాములు, హెల్త్ అసిస్టెంట్ రవి, ఎన్విరాన్%-%మెంట్ ఇంజనీర్ బి.వెంకట్రావు, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్స్, మున్సిపల్ సిబ్బంది, మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు .

## మంగాపురం గ్రామ సమస్యలను పరిష్కరించాలి



**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 1 (అక్షరంన్యూస్):** మంగాపురం గ్రామ అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తారని తల్లాడ మండల యువజన నాయకుడు గుజ్జర్లపూడి చింటూ అన్నారు. మంగళవారం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంగాపురం గ్రామంలోని పలు సమస్యలు అభివృద్ధిపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి సహకరించాలని చింటూ కోరారు. స్పందించిన ఎమ్మెల్యే పరిష్కారానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు.

## దమ్మపేట హై స్కూల్ నందు ఘనంగా బతుకమ్మ వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పేట మండలం/ అక్టోబర్ 1/ అక్షరం న్యూస్:** తెలుగుజాతికి అత్యంత పవిత్రమైన దసరా సంబరాలలో భాగంగా దమ్మపేట జిల్లా పరిషత్ పాఠశాల నందు ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా విద్యార్థినీ విద్యార్థులతో నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకలలో భాగంగా పాఠశాలకు చెందిన విద్యార్థినిలు బతుకమ్మలు తయారుచేసి బతుకమ్మలు ఆడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి మాట్లాడుతూ తాను పాఠశాలకు బదిలీ పై వచ్చిన తర్వాత మొట్టమొదటి బతుకమ్మ వేడుకలు ఎంతో వైభవంగా నిర్వహించిన సాటి ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులకు ఆమె ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## మోరంపూడి వెంకటేశ్వరరావు హఠాత్ మరణం పట్ల మండల వ్యాప్తంగా దిగ్భ్రాంతి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ అక్టోబర్ 1/ అక్షరం న్యూస్:** దమ్మపేట మండలంలోని పేరుగాంచిన స్నేహశీలి, మృదుస్వభావి అయిన మోరంపూడి వెంకటేశ్వరరావు అకాల మరణం పట్ల దమ్మపేట మండల ప్రజలు, వివిధ పార్టీ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనారోగ్యంతో హైదరాబాద్ చికిత్స పొందుతూ ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన మరణం పట్ల దమ్మపేట జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండల పరిధిలోనే అజాతశత్రువు అని మితభాషి అయిన మోరంపూడిని కోల్పోవడం చాలా బాధాకరమైన విషయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# హోరెత్తిన బతుకమ్మ సంబురం..





**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 1 (అక్షరంన్యూస్):** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తున్న బతుకమ్మ సంబురాలు తల్లాడ పట్టణంలోని యూనివర్సల్ విద్యాలయంలో మంగళవారం హోరెత్తాయి. పాఠశాల చిన్నారులు మహిళా ఉపాధ్యాయులు బతుకమ్మలను శోభాయమానంగా పలు రకాల పూలతో పేర్చి బతుకమ్మకు గౌరీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాఠశాల మైదానంలో తాము రూపొందించిన బతుకమ్మలను ఉంచి వలయాకారంలో బతుకమ్మల చుట్టూ లయబద్ధంగా చప్పట్లు తాళాలతో నృత్యాలతో వేడుకల్లో పాల్గొన్నారు. ఒక్కేసి పువ్వేసి చందమామ, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పలురకాల గేయాలు ఆలపిస్తూ నృత్యాలు చేశారు. విద్యార్థినీలు, మహిళా ఉపాధ్యాయునీలు పాఠశాల నుంచి బతుకమ్మలతో పాఠశాల మైదానం వరకు ప్రదర్శనతో కనువిందు చేసి సంబురాలు నిర్వహించారు. పలు రకాల నైవేద్యాలను గౌరీ మాతకు నివేదన చేసి అనంతరం నైవేద్యాలను అందరికీ పంచి ఆనందోత్సవాలతో బతుకమ్మ వైభవాన్ని చాటి చెప్పారు. అనంతరం బతుకమ్మలను నీళ్లలో నిమజ్జనం చేసే ప్రక్రియ ఉత్సాహంగా జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మేరీ సోఫియా మాట్లాడుతూ ..బతుకమ్మ వేడుకలు మన రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబిస్తూ విశ్వవ్యాప్తంగా ప్రతిష్టను పెంచుతున్నాయన్నారు. పుష్పాలనే భగవంతునిగా భావించి కొలిచే అరుదైన పర్వదినం బతుకమ్మ సంబరాల ద్వారా తొమ్మిది రోజులు నిర్వహిస్తున్నామన్నారు. తొలి రోజు జరిపే ఎంగిలిపూల బతుకమ్మ మొదలుకొని చివరి రోజున జరిపే సద్దుల బతుకమ్మ వేడుకల వరకు మహిళలంతా సమైక్యతను, అనుబంధాలను, ఆప్యాయతను, ఆనందాలను పంచుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మహిళా ఉపాధ్యాయులు కటికి కృష్ణవేణి, నాగమణి, సమత, రోహిణి, రమాదేవి, బీజాన్, మనీషా, శ్రావణి, గీతాంజలి, చల్లా కృష్ణవేణి, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో రెండు వందల కోట్ల రూపాయలు కుంభకోణం..

**- ఎస్ ఏ ఆర్ రైస్ మిల్లు తోసహ ఐదు మిల్లుల యాజమాన్యాలు ఆస్తులు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి..**
**- రెండు వందల కోట్ల రూపాయలు కుంభకోణం కు సహకరించిన...**
**- జిల్లా అధికారులను సర్వీస్ నుంచి బర్తరఫ్ చేసి క్రిమినల్ చర్యలు తీసుకోవాలి..**
**- ప్రస్తుత మంత్రి, మాజీ మంత్రి అనుచరులే కుంభకోణం లో పెద్ద తలకాయలు...**
**- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



**ఖమ్మం/ వైరా అక్టోబర్ 1 (అక్షరంన్యూస్) వైరా:-** ఖమ్మం జిల్లాలో రెండు వందల కోట్ల రూపాయలు సిఎంఆర్ ధాన్యం కుంభకోణం లో పెద్ద తలకాయలు తాజా మంత్రులు, మాజీ మంత్రుల అనుచరులే అని ఎస్ ఏ ఆర్ రైస్ మిల్లు తోపాటు మిగితా నాలుగు రైస్ మిల్లు యజమానులు కుటుంబ సభ్యులు ఆస్తులు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం వైరా మండలం సిరిపురం గ్రామం లో సిపిఎం గ్రామ మహాసభలు సందర్భంగా జరిగిన సభలో రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రాజకీయం వ్యాపారం విడదీయరాని బంధం ఏర్పడి భారీ కుంభకోణాలకు తెరలేపారు అని అన్నారు. ప్రభుత్వం రైతులు దగ్గర వరి ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు బియ్యం ఆడించుటకు అప్పగించారు అని ఇప్పుడు ధ్యానం లేదు, బియ్యం లేవు రెండు వందల కోట్ల రూపాయలు బియ్యం సరఫరా చేయకుండా జిల్లా అధికారులు మిల్లుల యాజమాన్యాలు తో కుమ్మక్కు అయ్యారని సమగ్ర విచారణ జరిపి రెండు వందల కోట్ల రూపాయలు కుంభకోణం కు కారకులు నుంచి డబ్బులు రికవరీ చేయడం తోపాటు శాశ్వతంగా మిల్లుల సీజ్ చేయాలని రాంబాబు అన్నారు, అధికారంలో ఉన్న మంత్రులు బంధువులు స్నేహితులు గా జిల్లాలో చలామణి అయ్యేవారు ఈ కుంభకోణానికి ప్రధాన పాత్ర సూత్రధారులు అని అన్నారు. రెండు వందల కోట్ల రూపాయలు కుంభకోణం లో ఎస్ ఏ ఆర్ రైస్ మిల్లు 82 కోట్ల రూపాయలు భాగస్వామ్యం అని జిల్లా మంత్రులు పేరు చేప్పుకొని ప్రభుత్వ భూములు ఆక్రమణ, రైతులు సాగు భూములు రహదారులు కబ్జా,మట్టి, ఇసుక మాఫియా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాంబాబు కోరారు ఈ కార్యక్రమంలో వైరా మండల సిపిఎం కార్యదర్శి తోట నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, నల్లమల కోటేశ్వరరావు, చింత నిప్పు చంద్రరావు,ద్రోణాదుల నాగేశ్వరరావు, లక్ష్మయ్య,మధు ,, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ ఫలితాలలో రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించిన శ్రావణి

**- ప్రశంసించినపెద్దలు.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ అక్టోబర్ 1 / అక్షరం న్యూస్:** ఇటీవల జరిగిన డీఎస్సీ పరీక్షా ఫలితాలలో రాష్ట్రవ్యాప్తంగా మొదటి స్థానం సాధించిన అశ్వరావుపేట పట్టణానికి చెందిన కొనిసి శ్రావణి. ఘన విజయాన్ని సాధించిన శ్రావణి కి జిల్లా వ్యాప్తంగా ప్రశంసల జల్లులు వెలువెత్తుతున్నాయి. ఈ విజయం పట్ల శ్రావణి మాట్లాడుతూ ఇంతటి విజయానికి తమ తల్లిదండ్రులు, తన శ్రేయోభిలాషులే కారణమని పుట్టిన గడ్డకు పేరు తేవడం చాలా గర్వంగా ఉందని ఆమె భావోద్వేగానికి గురి అయ్యారు. అశ్వరావుపేట పట్టణానికి చెందిన ట్రాన్స్కో డిపార్ట్మెంట్ లైన్ ఇన్స్పెక్టర్గా సేవలు అందించిన మధుసూదన్ రావు ( లేటు) కుమార్తె శ్రావణి ఇంతటి ఖ్యాతి సాధించడం పట్ల పలువురు, మరియు ట్రాన్స్కో అధికారులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు



**కరీంనగర్/చిగురుమామిడి/సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్):** చిగురుమామిడి మండల కేంద్రంలో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీఎమ్మెల్యే సతీష్ కుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు ఆశించాలని కార్యకర్తలు నాయకులు అభిమానులు ఆకాంక్షించారు. రెండుసార్లు హుస్నాబాద్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, మండల నాయకులు మంకు శ్రీనివాస్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు ఆకవరంమరం శివప్రసాద్,నాయకుల పెనుకుల తిరుపతి,బెజ్జంకి రాంబాబు,మాజీ సర్పంచులు కానుగంటి భూమిరెడ్డి,బెజ్జంకి లక్ష్మణ్,సన్నిల్ల వెంకటేష్,బోయిని శ్రీనివాస్, అన్నాడు మల్లికార్జున్ రెడ్డి, తాటికొండ సందీప్ రెడ్డి, దేశిని రాజయ్య,నాగెల్లి రాజిరెడ్డి, ఎండి సర్వర్ పాషా, పెసరి మొగిలి, బొట్ల రవి, బోయిని శంకర్,నిలుగొండ దశరథం, పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ అవార్డు బాటలో భూపాలపట్నం గ్రామపంచాయతీ

**-గ్రామపంచాయతీ పరిశీలనకు వచ్చిన పంచాయతీ అడిషనల్ కమిషనర్ కృష్ణన్**
**-గిరిజన పద్ధతిలో స్వాగతం పలికిన ఎంపీడీవో, ఎంపీవో, మాజీ సర్పంచ్, మాజీ ఉప సర్పంచ్**
**-గ్రామంలో ఇంటింటికి తిరిగిన పంచాయతీరాజ్ అడిషనల్ కమిషనర్**
**-గ్రామపంచాయతీ పరిశుభ్రతపై హర్షం**
**-జాతీయస్థాయిలో ఎంపిక కావడంపై తనదైన ముద్ర వేసిన ఎంపీఓ**



**భద్రాద్రికొత్తగూడెం, పినపాక,అక్టోబర్01(అక్షరంన్యూస్):** భూపాలపట్నం గ్రామపంచాయతీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పచ్చదనం పరిశుభ్రతపై నామినేట్ చేయబడిన ఏకైక పంచాయతీ. గత ఐదు సంవత్సరాల నుండి పంచాయతీని అభివృద్ధి చేయడంలో పంచాయతీ సర్పంచ్ కొర్స కృష్ణంరాజు, ఉపసర్పంచ్ నిటా వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్లు ఎంతగానో కృషి చేశారు. గ్రామంలో ప్రతి సమస్యను పరిష్కరిస్తూ లెట్రిన్ దగ్గర నుండి రహదారుల నిర్మాణంలో తమదైన ముద్ర వేశారు. ఐదు సంవత్సరాల పదవి కాలం ముగియడంతో భూపాలపట్నం పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా పినపాక ఎంపిఓ వెంకటేశ్వరావు బాధ్యతలు చేపట్టారు. దానికి తోడు గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రకుమార్ గ్రామపంచాయతీకి తుది మెరుగులు దిద్దడంతో భూపాలపట్నం గ్రామపంచాయతీ నేషనల్ అవార్డుకు నామినేట్ చేయబడింది. దీంతో గ్రామపంచాయతీలో ప్రతి పని ఎంపీఓ పర్యవేక్షణలో చేస్తూ జిల్లాలోని నేషనల్ అవార్డుకు ఎన్నిక అయ్యేందుకు సిద్ధమైంది. మంగళవారం రాష్ట్ర పంచాయతీ అడిషనల్ కమిషనర్ కృష్ణన్ గ్రామపంచాయతీని పరిశీలించేందుకు చేరుకున్నారు. పినపాక ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కృష్ణంరాజు, మాజీ ఉపసర్పంచ్ నిట్టా వెంకటేశ్వర్లు ఆయనకు గిరిజన సంప్రదాయ ప్రకారంలో ఘన స్వాగతం పలికారు. డోలు డప్పుల సంప్రదాయాలతో నూతన పంచాయతీ కార్యాలయానికి స్వాగతం పలికారు. తమ గ్రామ పంచాయతీని జాతీయస్థాయిలో తీసుకు వెళ్లేందుకు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఒకప్పుడు భూపాలపట్నం గ్రామపంచాయతీ పేరే తెలియని పరిస్థితి నుండి నేషనల్ అవార్డుకు ఎంపిక కాబడి జిల్లా స్థాయిలో గుర్తింపు పొందింది. ఈ స్థాయికి చేరుకోవడంలో పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు తనదైన ముద్ర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి సర్పంచ్ కృష్ణంరాజు, ఉప సర్పంచ్ నిట్ట వెంకటేశ్వర్లు సేవలు మరువలేని అని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి, కొన్ని లక్ష్యాలను ఏర్పరచుకొని గ్రామపంచాయతీని అభివృద్ధి బాటలో నడిపించారని తెలిపారు. గ్రామస్తుల సహకారాలు మరవలేనివని సర్పంచ్ కృష్ణంరాజు ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. జాతీయస్థాయిలో పంచాయతీకి గుర్తింపు రావడంతో హర్షం వ్యక్తం చేశారు. తమ గ్రామానికి జాతీయస్థాయిలో అవార్డు రావాలని గ్రామస్తులు కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ...

**- అక్షర స్కూల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు...**
**- భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చిన విద్యార్థులు...**
**- ఆటపాటలతో అలరించిన చిన్నారులు...**



**మహబూబాబాద్ /బయ్యారం /అక్టోబర్ 1/అక్షరం న్యూస్:** యావత్తు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఆడబిడ్డ ఎంతో భక్తిశ్రద్ధలతో మొదటి రోజు నుండి ఆఖరి రోజు వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే బతుకమ్మ,నేటితో ప్రారంభం కావడంతో రాష్ట్రమంతా వివిధ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా,బయ్యారం మండల పరిధిలోని గంధంపల్లి అక్షర స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబురాలు జరిగాయి. కరస్పాండెంట్ బోడ రమేష్ ఆధ్వర్యంలో పాఠశాల మొత్తాన్ని పూలవనంగా మార్చి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసి చిన్నారులతో బతుకమ్మ సంబరాలు జరిపించారు. ఈ సందర్భంగా బోడ రమేష్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ అనేది మన ఇంటి పండుగ మన పండుగను మనం జరుపుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ అని అన్నారు. నాటి నిజాం పోలీసులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసిన వీర మహిళలు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ ఆత్మగౌరవ పతాకాన్ని నిలబెట్టడంలో బతుకమ్మ కీలకపాత్ర పోషించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609